ప్రజాశక్తి
కృష్ణా
ఆదివారం
జనవరి - 7
2018
పేజీలు 12



దళిత శ్మశానవాటిక ఆక్రమణకు గురైందని నందిగామలో నిర్వహించిన జన్మభూమిలో సమస్యను వివరిస్తున్న సిపిఎం నాయకులు

దేశానికి యువశక్తి దోహదపడాలి

శాసనసభ స్పీకర్ కోడెల శివప్రసాదరావు

ప్రజాశక్తి - మచిలీపట్నం

యువశక్తి మనకున్న గొప్ప సంపదని, యువతను సరైన దిశలో నడిపిస్తే గొప్ప దేశంగా తయారౌతుందని శాసనసభ స్పీకర్ కోడెల శివప్రసాద్ అన్నారు. స్థానిక హిందూ కళాశాల గ్రౌండ్‌లో యువకెరటాలు 2018 కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి రెండు రోజుల యువకెరటాలు కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకెరటాలు కార్యక్రమం రెండు రోజుల పాటు విద్యార్థులతో సందడి చేయనున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్య, వైజ్ఞానిక రంగాలకు సంబంధించి క్విజ్, ఉపన్యాసాలు వంటి వాటిల్లో నిర్వహించే పోటీల్లో విజేతలు కావడానికి వారివారి ప్రతిభ, నైపుణ్యం చూపాలని సూచించారు. దేశానికి, రాష్ట్రానికి యువత స్ఫూర్తిదాయకమన్నారు. ఉపాధ్యాయులు పాఠాలు బోధించడమే గాక మంచి విలువలు, అలవాట్లు నేర్పించాలన్నారు. విద్యార్థులు కేవలం చదువులే కాక వారిలో దాగివున్న నైపుణ్యం వెలికితీయడంలో నిపుణులుగా, గొప్ప క్రీడాకారులుగా తయారౌతారని

మిగతా 4లో



మాట్లాడుతున్న శాసనసభ స్పీకర్ కోడెల శివప్రసాదరావు

లోటుబడ్జెట్‌లో ఉన్నా అభివృద్ధికి ప్రాధాన్యత

రాష్ట్ర ఆర్థికశాఖామంత్రి యనమల రామకృష్ణుడు

ప్రజాశక్తి - కృత్తివెన్ను

రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికీ అభివృద్ధి దిశగా ముందుకువెళు న్నామని రాష్ట్ర ఆర్థికశాఖామంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. కృత్తివెన్ను మండలం చినపాండ్రాకలో శనివారం జరిగిన జన్మభూమి గ్రామసభలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర విభజనతో రూ.17 వేల కోట్లు లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంతో అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ప్రజాసమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం జన్మభూమి రూపంలో ముందుకొచ్చిందన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీలకు సబ్‌ప్లాన్ కింద రూ.700 కోట్లు కేటాయించామన్నారు. అర్హులందరికీ పింఛన్లు అందిస్తున్నామన్నారు. రాష్ట్ర జలవనరుల శాఖామంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ లక్ష ఇళ్లస్థలాల పంపిణీ కార్యక్రమం త్వరలో చేపడతామన్నారు. రూ.2500 కోట్లతో ఎన్‌హెచ్ విస్తరణ పనులు చేపట్టామన్నారు. సకాలంలో పట్టిసీమను పూర్తిచేసి దిగువ ప్రాంతానికి నీటిని అందించామని, 2019 నాటికి బందరుపోర్టు పూర్తిచేసి జలరవాణా జరిగేలా చూస్తామన్నారు. ఎంపి కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ పథకాలను గ్రామస్థాయిలో తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలదే అన్నారు. ఎమ్మెల్యే కాగిత వెంకట్రావు, మాజీ శాసనసభ్యులు బూరగడ్డ వేదవ్యాస్ మాట్లాడుతూ జన్మభూమి వేదికపై వచ్చిన సమస్యలు పరిష్కరిస్తామని, ప్రజలకు సంక్షేమ పథకాల అమలులో అవకతవకలు జరగకుండా చూడాల్సిన బాధ్యత ఉద్యోగులపై ఉందన్నారు. ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు మాట్లాడుతూ జన్మభూమి వేదిక సంక్రాంతి శోభను సంతరించుకుందని, అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. వేదికను సుందరంగా తీర్చిదిద్దిన నాయకులు, అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ఎన్.సత్యనారాయణ, ఎఎంసి గుడిశేవ మహాలక్ష్మి, జడ్‌పిటిసి ఒడుగు తులసీరావు, ఎంపిపి వలవల సత్యనారాయణ, తహశీల్దార్ భరత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఉద్యోగుల వినతి

మచిలీపట్నం : ఎపిసిపిఎస్ఇఎ కృష్ణాజిల్లా, మచిలీపట్నం పురపాలక సంఘం ఉద్యోగుల ఆధ్వర్యంలో రాష్ట్ర ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు శనివారం మచిలీపట్నంలో కలిసి వినతిపత్రం

మిగతా 4లో



మచిలీపట్నంలో జరిగిన జన్మభూమి సభలో మాట్లాడుతున్న మంత్రి రామకృష్ణుడు

19 నుంచి సిపిఎం తూర్పుకృష్ణా ప్రథమ మహాసభలు

కార్యదర్శి ఆర్.రఘు



మాట్లాడుతున్న ఆర్.రఘు

ప్రజాశక్తి- గుడివాడ

ఈ నెల 19,20,21 తేదీల్లో గుడివాడలో సిపిఎం తూర్పు కృష్ణా మహాసభలు నిర్వహించనున్నట్లు ఆ పార్టీ తూర్పు కృష్ణా కార్యదర్శి ఆర్.రఘు తెలిపారు. శనివారం స్థానిక కామ్రేడ్ సుందరయ్యభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మహాసభల సందర్భంగా భారీ ప్రదర్శన, బహిరంగ సభ ఏర్పాటు చేశామని వివరించారు. చంద్రబాబు ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ ప్రజా పోరాటాలకు వేదికగా సిపిఎం నిలిచిందన్నారు. మూడేళ్ళ వ్యవధిలో గుడివాడ డివిజన్‌లోని ఏడు మండలాల్లో భూపోరాటాలు సాగుతున్నాయన్నారు. తొలుత ఇలపర్రులో ప్రారంభమైన పోరాటం మిగిలిన మండలాలకు విస్తరించిందన్నారు. కృష్ణానది లంక భూముల్లో వల్లూరుపాలెం గ్రామంలో ఎస్‌సి, బిసిలకు చెందిన భూములను ఏక్‌సాల్ లీజు పేరుతో తీసుకుని భూపెత్తందారులు ఆక్రమించుకున్నారన్నారు. దీనిపై పోరాటం సాగుతోందన్నారు. మచిలీపట్నంలో ఓడరేవు నిర్మాణం పేరుతో 33వేల ఎకరాలను స్వాధీనం చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నించిందన్నారు. స్థానికులు సెంటు భూమిని

మిగతా 4లో

సమస్యలతో దద్దరిల్లిన గ్రామసభలు



తిరువూరులో వినతిపత్రం అందచేస్తున్న సాంబారు వెంకటేశ్వర్లు



ముసునూరు మండలంలో వినతిపత్రం
సిపిఎం నాయకులు,లంబాడి తండా మహిళలు

గంపలగూడెం : శనివారం మండలంలోని దుందిరాలపాడు, తునికపాడు, రాజవరం గ్రామాలలో జన్మ భూమి మాఊరు గ్రామసభలు నిర్వహించగా ప్రజా సమస్యలతో దద్దరిల్లాయి. ఈసభల్లో ముఖ్యఅతిధిగా పాల్గొన్న జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గద్దె అనురాధను ఆయా గ్రామస్థులు మంచినీటి, రోడ్ల సమస్యలపై నిలదీశారు. దుందిరాలపాడులో దళితవాడలో మంచినీళ్లు రావడం లేదని, కేవలం రెండు బిందెలు మాత్రమే వస్తు న్నాయని, తాము పనులకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నామని పలువురు విన్నవించుకున్నారు. దీంతో ఆర్‌డబ్ల్యుఎస్ ఎఈ పాపారావును మంచినీటి సమస్య గురించి అడగగా గ్రామంలో మంచినీటి సమస్య ఉన్నట్లు తమ దృష్టికి రాలేదన్నారు. పంచాయతీ కార్యదర్శి శివనాగమణిని పిలిచి అడగ్గా గ్రామంలో మూడు వాటర్ ట్యాంకులున్నాయని, మూడు డైరెక్టు పంపింగ్‌స్కీములున్నాయని, మంచినీటి సమస్యేలేదని తేల్చారు. దీంతో దళితులు ఆగ్రహం వ్యక్తంచేస్తూ వచ్చిన వారికే నీళ్లువస్తున్నాయని, మా కు నీళు రావడంలేదని, ఇళ్లల్లో వేసుకున్న పంపులకు మోటర్లు బిగించి హౌస్‌లను నింపుతున్నారని అను రాధ దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే స్పందించిన ఆమె గ్రామకార్యదర్శి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఈ, ఎలక్ట్రసిటీ ఎఈ, పోలీసుల సహకారంతో అక్రమ కనెక్షన్లు తొలగించాలని, ఈసభలోనే తీర్మానం ఆమోదించి అమలు చేయాలని ఆదేశించారు. గ్రామంలో ఆరునెలలుగా వాటర్‌ట్యాంకులను కడగడం లేదని, వీధిదీపాలు వేయడంలేదని, అంతర్గత రహదారులు అధ్వాన్నంగా ఉన్నాయని ప్రజలు ఒక్కసారిగా చెప్పేందుకు ప్రయత్నంచేయగా గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. అలానే గ్రామంలో 10 మందికి రేషన్‌కార్డులున్నప్పటికీ మూడు సంవత్స రాల నుండి రేషన్ అందడంలేదని ఫిర్యాదు చేశారు. పెలుగొలను, మల్లెంపాడు రహదారికి మరమ్మతు లు నిర్వహించాలని గ్రామస్థులు విజ్ఞప్తిచేశారు. ఒక రైతు పాస్‌పుస్తకం కోసం దరఖాస్తు చేసి రెండు సం వత్సరా లయినా పాస్‌పుస్తకం రాలేదని ఆమె దృష్టికి తీసుకొచ్చారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ ఇన్ చార్జ్ నల్లగట్ల స్వామిదాస్, డిసిఎంఎస్ డైరెక్టర్ చెరుకూరి రాజేశ్వరరావు, నాగార్జున సాగర్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ వై.పుల్లయ్యచౌదరి, తిరువూరు డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ డి.సీతారామప్రసాద్, టిడిపి జిల్లా కార్యదర్శి వై.నాగ మల్లేశ్వరరావు, జడ్పీటీసి డి.వి.కృష్ణారావు, స్పెషల్ అధికారి శ్రీనివాసరరావు, ఎంపిడివో కె.ప్రభాకరరావు, తహశీల్దార్ షకీరున్నీషాబేగం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఆయా సభలకు గ్రామసర్పంచ్‌లు మోదుగు సునీత, చావా కృష్ణకుమారి, మోదుగు జ్ఞానమ్మలు అధ్యక్షత వహించారు.

సాగర్ జలాలు విడుదల చేయాలి : సిపిఎం

తిరువూరు : మెట్టప్రాంతాలయిన చింతల పాడు, ఎరుకోపాడు రైతులు నాగార్జున సాగర్ జలాలపై ఆధారపడి ఉన్నారని, ఆ జలాలను విడుదల చేయించాలని సిపిఎం మండల కార్యదర్శి సాంబారు వెంకటేశ్వర్లు జన్మ భూమి గ్రామసభల అధికారులకు వినతిపత్రం అందచేశారు. శనివారం ఈరెండు గ్రామాల్లో గ్రామసభ లు జరిగాయి. సాగర్ జలాలు రాకపోవడంతో వేసిన పంటలు మధ్యలోనే ఎండిపోతున్నాయన్నారు. అధికారులు దీనిపై దృష్టిపెట్టి ఈప్రాంతాలకు నీటిని సరఫరా చేయించా లన్నారు. ఎరుకోపాడులో దళితులకు శ్మశానవాటిక లేకపోవ డంతో శవాలను రోడ్లవెంటే సమాధి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ మే స్థలాన్ని కొనుగోలుచేసి శ్మశాన వాటిక నిర్మించాలని కోరారు. జన్మభూమి సభలంటే ప్రజా సమస్యల వేదికగా ఉండాలే తప్పా ఉపన్యాసాలకు పరిమి తం కాకుడదని ఆయన ఈసందర్భంగా అధికారులకు సూచించారు.

ఇళ్ల స్థలాలివ్వాలని సిపిఎం ఆధ్వర్యంలో వినతిపత్రం

ముసునూరు : మండలంలోని బలివే గ్రామం లో గ్రామ పంచాయతీ సర్పంచ్ నాగుల శ్రీనివాసరావు ఆధ్యక్షతన జరిగిన జన్మభూమి-మా ఊరు గ్రామ సభలో బలివే శివారు లంబాడి తండా వాసులు ఇళ్ల స్థలాలు ఇవ్వా లని సిపిఎం మండల కార్యదర్శి పిల్లి మురళీ ఆధ్వర్యంలో మండల ప్రత్యేకాధికారి పి.డి.వెంకటేష్‌కు వినతిపత్రం ఆందచేశారు. ఇళ్ల స్థలాలు, ఇళ్లులేక, ఉన్న తాత్కాలిక ఇళ్లకు కరెంట్ సదుపాయం లేక, తమ పిల్లలు చదువుకోవడానికి బడి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని సభలో అధికారులకు మొరపెట్టుకున్నారు. కేవలం ఎలక్షన్లప్పుడు మాత్రమే తమ తండాకు నాయకులు వచ్చి హామీలు ఇస్తూ మోసం చేస్తున్నారని అన్నారు. నాయకులు, అధికారులు స్పందించి ఇళ్ల స్థలాలు మంజూరు చేయించి ఆదుకోవాలని కోరారు. ఈ సందర్భంగా నెలరోజుల్లో తండాను సందర్శించి సమస్యను పరిష్కరిస్తామని ప్రత్యేకాధికారి తెలిపారు. దీంతో తండా వాసులు సిపిఎం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

అలాగే మండల పరిధిలోని ఎల్లాపురంలో జరిగిన సభలో ప్రభుత్వ సంక్షేమ పథకాలైన పింఛన్లు, రేషన్ ఇవ్వడంలేదని పలువురు అధికారులకు మొరపెట్టుకున్నారు. అయితే జన్మభూమిలో పాల్గొనటానికి వచ్చిన గ్రామస్థులు కూర్చోవడానికి సరైనా సదుపాయలు కల్పించకపోవడంతో చాలామంది వెనుదిరిగి వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి చిలుకూరి వెంకటేశ్వరరావు, ఎంపిపి మల్లిపెద్ది విజయ మదుసూధనారావులు, సర్పంచ్ జలగం పద్మజ, వైసిపి నాయకులు జలగం శేషగిరిరావు, మండల స్పెషల్ ఆఫిసర్ పి.డివెంకటేష్, ఎంపిడిఒ కె.పార్ధసారధి, తహశీల్ధార్ కె.బి.సీతారామ్ ,ఈఒపిర్‌డి పి.శంకరావు, మండల గ్రామ స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

11న ముగ్గుల పోటీలు

గంపలగూడెం : సంక్రాంతి పండుగ పురస్కరించుకొని విశిష్ట జూనియర్ అండ్ డిగ్రీ కళాశాలల ఆధ్వర్యంలో జనవరి 11 వ తేదీన మధ్యాహ్నం ఒంటి గంటకు ముగ్గులు పోటీలు నిర్వహిస్తున్నటు కళాశాల కరస్పాండెంట్ యడ్లపల్లి శ్రీనివాసరరావు తెలిపారు. ఈపోటీలలో ప్రథమ బహుమతిగా టేబుల్ టాప్ గ్రైండర్, ద్వితీయ బహుమతిగా ప్రెస్టేజ్ 3 ఇన్ 1 మిక్సీ, తృతీయ బహుమతిగా బటర్‌ప్లై కుక్కర్ మరో 7 కన్సోలేషన్ బహుమతులు, పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకు ప్రత్యేక బహుమతి ఇవ్వడం జరుగుతుం దన్నారు. ఈ పోటీలలో పాల్గొనేవారు నిర్ణీత ఎంట్రీ ఫారమ్‌లో రంగులు దిద్దిన ముగ్గులువేసి 8వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు తమ కళాశాలలో అందచేయా లన్నారు. ఆమోదంపొందిన ఎంట్రీలకు సంబంధించిన వారే ఈపోటీలలో కళాశాల ఆవరణలో ముగ్గువేయాల్సి వుంటుం దన్నారు. ఈపోటీకి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గద్దె అనురాధ ముఖ్యఅతిధిగా హాజరవుతారన్నారు. ఈపోటీల్లో విద్యార్థి నీలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

ఓటు వజ్రాయుధం వంటిది : ఆర్‌డిఒ

నూజివీడు: ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రా యుధం వంటిదని నూజివీడు ఆర్‌డిఒ చెరుకూరి రంగయ్య అన్నారు. స్థానిక ఎస్ఆర్ఆర్ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం ఓటు హక్కు ప్రాధాన్యత వినియోగం గురించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతిఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలన్నారు. కుల, మత, డబ్బు తదితర ప్రలోభాలకు లొంగకుండా సక్రమంగా ఓటు వినియోగిం చుకోవా లన్నారు. అనంతరం ఎస్ఆర్ఆర్ పాఠశాల నుండి ర్యాలీగా చిన్న గాంధీ బొమ్మ సెంటర్‌కు చేరుకుని విద్యార్థులు మానవహారం నిర్వహించారు. డివైఇఒ విక్టర్ రవిసాగర్, ఎన్నికల డిటి ఎస్‌వి.జగన్నాధరావు, ఎస్ఆర్ఆర్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎలికె.మదన్ కుమార్ పాల్గొన్నారు.

కళ్యాణ మండపాలు ఏర్పాటు చేయాలి

జి.కొండూరు : బిసిలకు ప్రత్యేకంగా మండల కేంద్రాలలో కళ్యాణ మండపాలు ఏర్పాటు చేయాలని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి, మైలవరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ ఎన్.మారేష్ ప్రభుత్వాన్ని డిమండ్ చేశారు. సంక్షమ సంఘం నాయకులు కాగిత ఆజేయ్‌కుమార్, కుక్కల శ్రీనివాసరావు, కార్యదర్శి గోపాల రావులతో కలిసి శనివారం మారేష్ విలేకర్లతో మాట్లాడుతూ మైలవరం నియోజకవర్గంలోని రెడ్డిగూడెం, మైలవరం, జి.కొండూరు, ఇబ్రహీంపట్నం మండలాల్లో బిసిలకు కళ్యాణ మండపాలు ఏర్పాటుచేస్తే బిసిలలోని అన్ని కులాలవారు వినియోగించుకుంటారని తెలిపారు. ఇప్పటి వరకు ఒక కులానికి సంబంధించిన కమ్యూనిటీ హాల్ నిర్మాణాలు జరుగుతున్నాయని, బిసిలందరికి చెందేలా ఈమండపాలు ఏర్పాటుకు ప్రభుత్వం కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జె.చంద్రబాబు, మరీదు నరసింహారావు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

తిరువూరు : అఖిల భారత వికలాంగుల హక్కుల వేదిక రూపొందించిన 2018 క్యాలెండర్‌ను ఎంపిడివో జి.వెంకటరమణ శనివారం ఆవిష్కరించారు. వికలాంగుల మనోధైర్యం, ఆత్మధైర్యంతో ముందుకు నడవాలని ఆమె సూచించారు. ఈకార్యక్రమంలో హక్కుల వేదిక జిల్లా అధ్యక్షులు తీగల ఆంజనేయులు, నియోజక వర్గ అధ్యక్షులు ధారా కృష్ణ, మండల అధ్యక్షులు జెట్టి రామా రావు, నాయకులు అంజియ్య, రామకృష్ణ పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎండిఒ, తదితరులు

కనీస వేతనాలు చెల్లించాలని కార్మికుల ధర్నా



ధర్నాచేస్తున్న కార్మికులు

గంపలగూడెం : తాము చేసే పనికి కనీస వేతనాలు చెల్లించాలని కోరుతూ రెండ్రోజులుగా చింతలనర్వ గ్రామం వద్దనున్న శర్వాణి ఆల్ఫో బ్రో ప్రయివేట్ లిమిటెడ్‌కు చెందిన సుమారు 200 మంది కార్మికులు తమ విధులను బహిష్కరించి సమ్మె చేస్తున్నారు. వారి సమ్మెకు పశ్చిమకృష్ణా సిఐటియు అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి జానపాటి వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శి మీసాల గోపాల కృష్ణ, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లవరపు కుటుంబరావు, నాళ్లా చినసత్యంబాబులు సందర్శించి వారికి తమ పూర్తి మద్ధతును తెలియచేశారు. కార్మికులు ఐక్యంగా నిలబడితే వారు కనీస హక్కులు సాధించేంత వరకు సిఐటియు అండగా ఉంటుందని వెంకటేశ్వరరావు హామీ యిచ్చారు. ఈసందర్భంగా కార్మిక చట్టం ప్రకారం వారికి అందాల్సిన కనీస సదుపాయాల గురించి ఆయన వివరించారు. ఈసంద ర్భంగా కార్మికులు మాట్లాడుతూ ఫ్యాక్టరీ ప్రారంభంలో తమకు పిఎఫ్, ఇఎస్ఐ కాకుండా రూ.275 ఇస్తామన్నారని, ప్రస్తుతానికి రూ.195 మాత్రమే ఇస్తున్నట్లు చెప్పారు. ఈ రూ.190 కాకుండా పిఎఫ్, ఇఎస్ఐకు రూ.30 కట్ చేస్తున్నట్లు తెలిపారు. ఫ్యాక్టరీలో కనీస వసతులు కూడా కల్పించడంలేదని, ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు నిలబడే పనిచేయాల్సి వస్తుం దన్నారు. పావుగంట ఆలస్యమయినా గేటు వేస్తున్నారని, ఆరోజు ఆఫ్ రేటు కింద లెక్కేనన్నారు. లంచ్ బ్రేక్ అర గంట ఇస్తారని, ఒంటిగంట వరకు మిషన్ రన్నవ్వడంవల్ల 1.10 వరకు సీసాలు వస్తూనే వుంటాయని, ఆ 10 నిముషాల తర్వాత లంచ్‌కు వెళ్తే మళ్లీ 1.30 కల్లా రెడీ అవ్వాల్సివస్తుందని, కొంతమంది సగం భోజ నాన్నే సరిపెట్టుకోవాల్సి వస్తుందన్నారు. తాము కనీస వేతనాలు సాధించేంత వరకు సమ్మె చేస్తామని ప్రక టించారు. కాగా కార్మికులను చర్చలకు పిలవగా సిఐటియ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వరరావు, జానపాటి వెంకటేశ్వ రరావు, కార్మిక ప్రతినిధులు దేవర అరుణ, ఆర్.మహాలక్ష్మీ, గద్దల నాగ మల్లేశ్వరరావు, మాతంగి నాగేశ్వరరావు తదితరులు చర్చలు జరిపారు. కానీ రూ.10 పెంచేందుకు మాత్రమే యాజమాన్యం అంగీకరిం చడంతో చర్చలు విఫలమయ్యాయి. కార్మిక ప్రతినిధులు కనీస వేతనం రూ.350 ఇవ్వాలని ప్రతిపా దన పెట్టగా తాము యాజమాన్యానికి తెలియ చేస్తామన్నారు. తిరిగి సమ్మె సోమ వారం నిర్వహిస్తామని వారు ప్రకటించారు.

క్రైం వార్తలు

ఆదివారం 7 జనవరి 2018

ప్రమాద బీమా కల్గి ఉండాలి

నందిగామ : ప్రభుత్వం కార్మిక శాఖ ద్వారా అందిస్తున్న సంక్షేమ పథకాలను ఇటుక బట్టీల కూలీలు సద్వినియోగం చేసుకోవాలని నందిగామ మండల లీగల్ సెల్ సర్వీసెస్ సభ్యులు పి.ప్రకాష్ అన్నారు. నందిగామ మండల సేవాధికార సంస్థ ఆద్వర్యంలో, నందిగామ మండల న్యాయసేవాదికార కమిటీ ప్యానల్ న్యాయ వాదులు కంచలలో ఇటుక బట్టీలను శుక్రవారం సాయంత్రం సందర్శించారు. ఇటుక బట్టీల్లో పని చేస్తున్న కార్మికులు సమస్యలు తెలుసుకున్నారు. ప్రతి కూలీ బ్యాంకు ఖాతా కల్గి ఉండాలని కోరారు. ప్రతిఒక్కరూ ప్రమాద బీమా సౌకర్యం కల్గి ఉండాలని కోరారు. న్యాయవాదులు జి.వెంకటరత్నం, కిరణ్, సురేష్, ఎస్.ఎం.కె.ఆజాద్, కంచల మాజీ సర్పంచ్ చలమల మదు తదితరులు పాల్గొన్నారు.

ప్రొటోకాల్‌పై నాయకుల వాగ్వాదం

తిరువూరు : స్థానిక చింతలకాలనీలో శనివారం 10, 11 వార్డులకు కలిపి జరిగిన జన్మభూమి, మాఊరు గ్రామసభ లో ప్రోటోకాల్‌పై టిడిపి, వైకాపా కార్యకర్తల మధ్య స్వల్ప వివాదంచోటుచేసుకుంది. సాయంత్రం మూడు గంటలకు నోడల్ అధికారి బి.వెంకటేశ్వరరావు అధ్యక్షతన ప్రారంభమైన సభలో ప్రతిపక్ష వైకాపా ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి పాల్గొన్నారు. అయితే రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ సభ్యురాలు నల్లగట్ల సుధా రాణిని వేదికమీదకు పిలవాలని టిడిపి కార్యర్తలు పట్టుపట్టారు. అయితే ఎలా పిలుస్తారని ఎమ్మెల్యే అన డంతో వైకాపా, టిడిపి శ్రేణుల మధ్య కొద్దిసేపు వాగ్వాదం జరిగింది. పోలీసులు, పెద్దలు ఇరువర్గాల వారికి సర్ధిచెప్పడంతో సమావేశం సజావుగా సాగింది.

అదనపు జూనియర్ సివిల్ జడ్జి తొలగింపు

జగ్గయ్యపేట : జగ్గయ్యపేట అదనపు జూనియర్ సివిల్ జడ్జిగా ఉన్న న్యాయమూర్తి ఎం.జాకబ్‌ను విధుల నుంచి తొలగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో ఆయన గురజాడ 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో న్యాయమూర్తిగా విధులు నిర్వహిస్తున్న సమయంలో ఆయనపై వచ్చిన ఆరోపణలు రుజువు కావటంతో హైకోర్టు విచారణ అనంతరం విధుల నుంచి తప్పించాలని ఆదేశించింది. ఆయన న్యాయ పోరాటానికి సిద్ధమవుతున్నారు.

ముగిసిన అంతర్ డిగ్రీ కళాశాలల ఆటల పోటీలు

తిరువూరు : స్థానిక శ్రీవాహిని ఇంజనీరింగ్ కళాశాలలో 10వ వార్షికోత్సవం సందర్భంగా కళాశాల ప్రాంగణంలో గత మూడ్రోజులుగా జరుగుతున్న అంతర డిగ్రీ కళాశాలల ఆటలపోటీలు శనివారం ఘనంగా ముగిశాయి. తిరువూరు, మైలవరం, నూజివీడు నియోజకవర్గాల పరిధిలోని ప్రభుత్వ, ప్రయివేటు డిగ్రీ కళాశాలలకు చెందిన క్రీడాకారులు కబడ్డీ, ఖోఖో, షటిల్, వాలీబాల్, త్రోబాల్ తదితర ఆటలపోటీలు బాలుర, బాలికల కు విడివిడిగా నిర్వహించారు. బాలుర కబడ్డీ విభాగంలో నూజివీడు శారదా డిగ్రీ కళాశాల ప్రథమ, తిరు వూరు డిగ్రీ కళాశాల రెండవ బహుమతులను సొంతం చేసుకున్నాయి. క్రికెట్‌లో తిరువూరు ప్రతిభ డిగ్రీ కళాశాల ప్రథమ, మైలవరం ఎస్ఆర్ఎస్‌విఆర్‌జిఎన్ఆర్ డిగ్రీ కళాశాల ద్వితీయ బహుమతులు పొందాయి. వాలీబాల్ పోటీలో నూజివీడు శారదా డిగ్రీ కళాశాల ప్రథమ, నూజివీడు వికాస్ డిగ్రీ కళాశాల ద్వితీయ బహుమతులు పొందాయి. ఖోఖో విభాగంలో తిరువూరు ఎస్ఎల్ఆర్ ప్రతిభ డిగ్రీ కళాశాల ప్రథ మ, తిరువూరు అక్షర డిగ్రీ కళాశాల ద్వితీయ బహుమతులు, బాట్మెంటన్‌లో విస్సన్నపేట శ్రీశ్రీ డిగ్రీ కళా శాల ప్రథమ, విజ్ఞాన్ డిగ్రీ కళాశాల ద్వితీయ బహుమతులు కైవసం చేసుకున్నాయి. బాలికల విభాగంలో కబడ్డీ, బాట్మెంటన్ పోటీలలో తిరువూరు అక్షర డిగ్రీ కళాశాల ప్రథమ, ఎస్-ఎల్ఆర్ ప్రతిభా డిగ్రీ కళాశాల ద్వితీయ బహుమతులు, ఖోఖోలో విస్సన్నపేట శ్రీసాయి డిగ్రీ కళాశాల ప్రథమ, తిరువూరు అక్షర డిగ్రీ కళాశాల ద్వితీయ బహుమతులు సాధించాయి. వీరందరికీ కళాశాల చైర్‌పర్సన్ పి.వెంకటేశ్వరరావు, కార్యదర్శి ఊటుకూరు సుబ్రహ్మణ్యం, ప్రిన్సిపాల్ డాక్టర్ రంగా నాగేంద్రబాబులు, ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యురాలు నల్లగట్ల సుధారాణి, జడ్పీ టీసి కిలారు విజయబిందులతో కలిసి బహుమతులు అందచేశారు.

విఒలను నియమించాలి : సిపిఎం


అధికారులను ప్రశ్నిస్తున్న సిపిఎం మండల కార్యదర్శి చంద్రశేఖర్

వత్సవాయి: పోలంపల్లిలో విఒలను బహిరంగంగా నియమించాలని సిపిఎం మండల కార్యదర్శి మండెపూడి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని పోలంపల్లి, పెంట్యాలవారి గూడెం గ్రామాల్లో జన్మభూమి మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో సమస్యలను వివరించారు. సాధికారత డ్వాక్రా గ్రూపులకు బహిరంగంగా విఒలను నియమించాలన్నారు. ప్రభుత్వాస్పత్రిలోకాన్పు అయితే పది సంవత్సరాలైనా డబ్బులు రాలేదని తెలిపారు. శ్మశానవాటిక వద్ద బట్టలు మార్చుకోవడానికి గదిని నియమించుకోవాలని మహిళలు ఎండిఒ దృష్టికి తీసుకు వచ్చారు. నీరు చెట్టు పథకం ద్వారా 2013, 15 సంవత్సరాలకు ఎన్ని నిధులు వచ్చాయో ఎంత ఖర్చు చేశారో తెలపాలని అన్నారు. అదే విధంగా హైస్కూల్‌కు ప్రహరీగోడ నిమిత్తం నిధులు మంజూరు అయ్యాయో లేదో తెలపాలని మండెపూడి చంద్రశేఖర్ అన్నారు. గ్రామాల్లో లబ్ధిదారులు ఉండి కూడా తంబ్ పడక పోవడంతో వారికి బియ్యం ఇవ్వడం లేదని అన్నారు. పెంట్యావారి గూడెంలో చంద్రన్న భీమా కార్డులు తీసుకువచ్చి అధికార పార్టీ నాయకుల ఇంట్లో పెట్టుకున్నారని వడ్డే పరమయ్య ఆరోపించారు. డ్వాక్రా గ్రూపుల్లో విఓలు రూ.5లక్షల వరకు డ్రా చేశారని, అవి నేటికి కూడా కట్టలేదని అన్నారు. రివాల్వింగ్ ఫండ్ కూడా తీసుకుని రివకరీ చేయలేదని తెలిపారు. బ్యాంకుల్లో కడితేనే రుణాలు ఇస్తున్నామని అంటున్నారని అన్నారు. సిపిఎం నాయకులు టి రాంబాబు, కంచర్ల కొండయ్య, శ్రీను, శ్రీనివాసరావు, సొసైటీ అధ్యక్షులు కాటేపల్లి రవికుమార్, కాటేపల్లి శ్రీనివాసరావు, తమ్మినేని రమేష్, మాజీ సర్పంచ్ కాటేపల్లి పుల్లయ్య, గ్రామసర్పంచ్ గంగిపోగు లక్ష్మి, ఆవుల రేణుక, సర్పంచ్ జయరాజు, మాజీ సర్పంచ్ శ్రీనివాసరావు, ఎండిఓ జయచంద్రగాంధీ, ఎంఆర్ఓ బోజరాజు, విఆర్ఓలు రమేష్, హౌసింగ్ ఎఇ అప్పారావు, వివిధ శాఖాధికారులు పాల్గొన్నారు.

వ్యక్తి దుర్మరణం

ఉంగుటూరు : రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి దుర్మణం పాలైన సంఘటన మండలంలోని పెదావుటపల్లిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం చిక్కవరం గ్రామానికి చెందిన వడ్లమూడి సునీల్‌కుమార్ (25) పెద ఆవుటపల్లిలోని ఓ ప్రయివేటు కంపెనీలో పనిచేస్తున్నాడు.రోజూ మాదిరిగానే శుక్రవారం డ్యూటికి వెళ్ళి తిరిగి బైక్‌పై వస్తుండగా పెద ఆవుటపల్లి వద్ద పదహారోనంబరు జాతీయ రహదారి దాటుతుండగా ఏలూరు వైపు నుంచి విజయవాడ వైపు వెళున్న ప్రయివేటు ట్రావెల్స్ బస్సు ఢీకొట్టింది.ఈ సంఘటనలో సునీల్‌కుమార్‌కు తీవ్రగాయాలై అక్కడిక్కడే మృతిచెందాడు. మృతదేహానికి శవపంచనామ నిర్వహించి పోస్టుమార్టరం నిమిత్తం గన్నవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై ఎ.సుబ్రమణ్యం తెలిపారు.ఈమేరకు ఐపిసి సెక్షన్ 304ఎ కింద కేసు నమోదు చేసిదర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

విద్యుత్ స్థంభాన్ని ఢీకొన్న కారు


విద్యుత్ స్థంభాన్ని ఢీకొట్టిన కారు

తిరువూరు : తిరువూరులో శనివారం తెల్లవారు జామున సుమారు ఏడు గంటల సమయంలో వేగంగా వస్తున్న కారు విద్యుత్ స్థంభాన్ని ఢీకొట్టడంతో స్థంభ విరిగి దానిపైనే పడింది. ఈసంఘటలో ఎటు వంటి ప్రాణనష్టం సంభవించలేదు. ఒక బాలికకు మాత్రం స్వల్ప గాయాలయ్యాయి. సత్తుపల్లి నుండి వస్తున్న కారు తిరు వూరు రాజుపేట పాత ఎడిబి బ్యాంక్ సెంటర్ వద్దకు రాగానే టైర్ బరెస్టై పక్కనే ఉన్న విద్యుత్ స్థంభాన్ని ఢీకొట్టింది. దీనితో స్థంభం పూర్తిగా విరిగి కారుపై పడింది. విద్యుత్ తీగలు రోడ్డుపై పడటంతో ప్రమా దం తృటిలో తప్పింది. కారులో డ్రైవర్‌తో పాటు నలుగురు ఉన్నారు. అయితే పుట్‌పాత్‌పై నడుచుకుంటూ వెళ్తున్న బాలికను ఆనుకొని కారు వెళ్లడంతో ఆ బాలిక స్పృహకోల్పోయి కిందపడిపోవడంతో స్వల్ప గాయమైంది. విద్యుత్ అధికారులు స్పందించి కరెంట్ సరఫరా నిలిపివేశారు.

క్రీడా దుస్తుల కొనుగోలుకు విరాళం


తిరువూరు : రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ కంచి రామారావు స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలకు చెందిన క్రీడాకారులకు క్రీడా దుస్తుల నిమిత్తం రూ.ఆరువేలు విరాళంగా శనివారం పాఠశాలలో అందజేశారు. ఈసందర్భంగా గ్రిగ్ పోటీలలో గెలుపొందిన బాలికలను ఆయన అభినందిం చారు. ఆటలలో రాణించి తిరువూరుకు మంచి పేరు తీసుకు రావాలని ఆయన విజ్ఞప్తిచేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం వెంకటేశ్వరమ్మ, పిడి రంగారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గొర్రెలకు టీకాలు

నందిగామ : మా ఊరు జన్మభూమి కార్యక్రమంలో పశువులకు గాలికుంటు వ్యాధి, సొంగ వ్యాధి రాకుండా వ్యాధినిరోధక టీకాలను ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య వేశారు. ఎమ్మెల్యేతో పాటు నందిగామ పశు సంవర్ధక శాఖ ఎడి కె.శ్రీనివాసులు, ప్రత్యేకాధికారి రామారావు, యార్డు చైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ ఐలపోగు భాగ్యలక్ష్మీ, టిడిపి నాయకులు కామసాని శ్రీనివాసరావు, సత్యమ్మ గుడి చైర్మన్ కామసాని వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

రైతుకు ట్రాక్టర్

కంచికచర్ల: కంచికచర్ల మండలం మోగులూరులో రైతురథం పథకం కింద సబ్సిడీపై మంజూరైన ట్రాక్టర్‌ను శనివారం ఎంపిపి వేల్పుల ప్రశాంతి, జెడ్‌పిటిసి కోగంటి బాబు లబ్ధిదారులకు అందజేశారు. మోగులూరు గ్రామానికి చెందిన షేక్ షమిఉల్లా అనే సన్నకారు రైతుకు రైతు రథం కింద సబ్సి డీపై ట్రాక్టర్ మంజూరైంది. శనివారం వారు లబ్ధిదారునికి ట్రాక్ట ర్ అందచేశారు. వ్యవసాయాధికారి ఆర్ సురేష్, ఎంపిటిసి వెలగ సీత, ఎంపిడిఓ వై.పిచ్చిరెడ్డి, తహశీల్దార్ పద్మజ, పాల్గొన్నారు.



మచిలీపట్నం
బృందావన్ : సప్తగిరి
శ్రీ వెంకటేశ్వర : జ్యామంజి
శ్రీ రామ్‌శాంతి : జవాన్
శ్రీ రామరాజు : హలో
సిరిక్రిష్ణ : ఒక్క క్షణం
సిరివెంకట్ : ఎంసిఎ
శ్రీ వినాయక్ : 2 కంట్రీస్
రేవతి : మళ్లీ రావా
మినీ రేవతి : జాలియట్ లవర్ ఆఫ్ ఇడియట్
శ్రీనటరాజ్ : సారధి

గుడివాడ
బొమ్మరిల్లు : సప్తగిరి ఎల్ఎల్‌బి
మినీ బొమ్మరిల్లు : మళ్లీ రావా
శ్రీలక్ష్మి : జస్టిస్ లీగ్
భాస్కర్ 70 ఎంఎం : ఎంసిఎ
భాస్కర్ 35 ఎంఎం : ఎంసిఎ
శ్రీరామ్ : ప్రేమిక
శ్రీ బ్రహ్మ : బాలకృష్ణుడు
సింధూర జీ3 : ఎంసిఎ
బాలాజీ : ఆక్సిజన్

నూజివీడు
ద్వారకా ఏసి : ఎంసిఎ
తిరుమల ఏసి : హలో
సత్యనారాయణ : ఇఈ
మినీ సత్యనారాయణ: రాజా ది గ్రేట్

ఆగిరిపల్లి
అను డీలక్స్ : ఎంసిఎ

విసన్నపేట
శ్రీనివాస : హలో
వెంకటేశ్వర : ఎంసిఎ
శ్రీరామ్ : ------

తిరువూరు
వెంకట్రామా : ఎంసిఎ
శ్రీకృష్ణా : సప్తగిరి ఎల్ఎల్‌బి
వెంకటేశ్వర : హలో
న్యూప్యాలెస్ : లలిత

నందిగామ
శ్రీ లక్ష్మిప్రసన్న : ------
విజయటాకీస్ : ఆక్సిజన్
మయూరి : సీత

జగ్గయ్యపేట
కమల : లక్కి
నటరాజ్ : టెన్
సాయికృప : మళ్లీరా..

చల్లపల్లి
సాగర్ : -------
కోమలా : ఒక్కక్షణం
కమల్ : ఎంసిఎ
శ్రీలక్ష్మి : వానవిల్లు

రైతు బజారులో కూరగాయల ధరలు
(కిలో.. రూ..లలో) (నిన్నటి ధరలు)

టమాటో	10	బీన్స్	26
వంకాయ	17	కాప్సికం	42
బెండ	20	చింత	24
పచ్చిమిర్చి	19	గుమ్మడి	15
కాకర	22	బూడిదగుమ్మడి	15
బీర	28	ఉసిరి	36
క్యారెట్	43	గోంగూర	50
దొండ	18	చిలగడదుంప	20
బంగాళదుంప	12	పెండలం	20
ఉల్లి	40	బొప్పాయి	22
గోరుచిక్కుళ్లు	20	వేరుశనగ	56
దోస	18	కొత్తిమీర	5
పెద్దసార	8	పుదీనా	3
చిక్కుళ్లు	28	మామిడి	22
చామదుంప	34	అరటి	5
అల్లం	32	క్యాలీఫ్లవర్	10
వెల్లుల్లి	46	క్యాబేజీ	14
కంద	24	మునగ	8
బీట్రూట్	22	ఆకుకూరలు	5
కీరదోస	12	నిమ్మ	12




కోడి మాంసం ధరలు

రకం	ధర
హోల్‌సేల్	రూ.95
విత్ స్కిన్	రూ.165
స్కిన్ లెస్	రూ.175




కోడి గుడ్ల ధరలు

విజయవాడ	రూ. 3.93
హైదరాబాద్	రూ. 3.98
ప.గోదావరి	రూ. 3.93
తూ.గోదావరి	రూ. 3.93
విశాఖ	రూ. 4.00
చిత్తూరు	రూ 3.98
చెన్నై	రూ. 4.05
నామకల్	రూ 3.90



బులియన్ మార్కెట్



24 క్యారెట్లు : 3,006(గ్రాము) : 30,006 (10గ్రా)
22 క్యారెట్లు : 2,818 (గ్రాము) : 28,180 (10గ్రా)
వెండి : 39.36(గ్రాము) : 39,360 (కిలో)

మొదటిపేజీ తరువాయి..

దేశానికి యువశక్తి దోహదపడాలి

తెలిపారు. విదేశాల్లో పాఠశాల స్థాయి నుండే క్రీడాకారులను గుర్తించి పదును పెడతారని తద్వారా అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో పతకాలు సాధిస్తున్నారని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆఫ్రో ఏషియన్స్ గేమ్స్ నిర్వహించిన విషయాన్ని గుర్తుచేశారు. వచ్చే ఏడాది రాష్ట్రంలో జాతీయ క్రీడలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం విద్యారంగం అభివృద్ధిలో భాగంగా ఇప్పటికే 10 వేల మంది టీచర్లను నియమించగా మళ్లీ డిఎస్‌సి నోటిఫికేషన్ ఇచ్చినట్లు తెలిపారు. విద్యారంగంలో సాంకేతికత అందిపుచ్చుకుంటూ డిజిటల్ క్లాస్ రూమ్‌లు ఏర్పాటు దిశగా అడుగులు వేస్తున్నట్లు వివరించారు. మానవ వనరుల్లో యువశక్తిని సద్వినియోగం చేసుకుంటే దేశాభివృద్ధి సాధ్యమన్నారు. నేటి సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటే ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని, ముఖ్యంగా యువత సాంకేతిక పరిజ్ఞానాన్ని దుర్వినియోగం చేయకుండా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు, తల్లిదండ్రులపై ఉందన్నారు. బందరు పోర్టు, పారిశ్రామిక రంగం ఈ ప్రాంతంలో అభివృద్ధికి ఎన్నో అవకాశాలు ఉన్నాయన్నారు. ఆర్థిక శాఖామంత్రి యనమల రామకృష్ణుడు మాట్లాడుతూ యువతను సరైన విధంగా నడిపిస్తే అద్భుత విజయాలు సాధించవచ్చన్నారు. సముద్రకెరటంలా యువకెరటాలు కొత్త ఆలోచనతో నిర్వహిస్తున్న కార్యక్రమాలు పట్ల సంతోషం వ్యక్తంచేసి మంత్రి కొల్లు రవీంద్రను అభినందించారు. రాష్ట్ర జలవనరుల శాఖామంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ పోర్టుతో యువత భవిష్యత్ బ్రహ్మాండంగా ఉంటుందన్నారు. సభకు అధ్యక్షత వహించిన మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ఎంతో ఘన చరిత్ర గల మచిలీపట్నంలో 1860లోనే 60 వేల జనాభా ఇక్కడ ఉండేదన్నారు. విజయవాడ, గుంటూరు మహానగరాలుగా అభివృద్ధి చెందినప్పటికీ బందరు వెనుకబడి ఉందన్నారు. ఈ నెల 8వ తేదీ రైతులను ముఖ్యమంత్రి వద్దకు తీసుకెళ్లి వారి సమస్యలను చర్చించి మార్చిలో పోర్టు పనులు ప్రారంభిస్తామన్నారు. బందరు పార్లమెంటు సభ్యులు కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ వివేకానంద స్ఫూర్తితో గత నాలుగేళ్లుగా యువకెరటాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఆటలు, పాటలు, నృత్యాలు, పెయింటింగ్‌లో నైపుణ్యంతో అందరూ రాణించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం మాట్లాడుతూ మన సంస్కృతికి నిదర్శనం భారతదేశం, మనకున్న అపార సంపద యువత అన్నారు. యువత ప్రగతికి చిహ్నాలు అన్నారు. తొలుత పాఠశాల విద్యార్థులు మార్చ్‌ఫాస్ట్ నిర్వహించి అతిథులకు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం పావురాలను ఎగురవేసి 2018కి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు, మాజీ మంత్రి నడకుదిటి నరసింహారావు, మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్, ఎఎంసి చైర్మన్ చిలంకుర్తి సుబ్రహ్మణ్యం, ఎంపిపి కాగిత వెంకటేశ్వరరావు, జడ్‌పిటిసి లంకె నారాయణప్రసాద్ మున్సిపల్ వైస్‌చైర్మన్ పంచపర్వాల కాశీవిశ్వనాథం, కొనకళ్ల జగన్నాథరావు, ఇలియాస్ పాషా తదితరులు పాల్గొన్నారు.

లోటుబడ్జెట్‌లో ఉన్నా అభివృద్ధికి ప్రాధాన్యత

అందజేశారు. సిపిఎస్ ఉద్యోగులకు విడుదల చేసిన గ్రాట్యుటీ ఉత్తర్వులు జిఓ నెం.107/7/2017, జిఓ 121/7/2017కు సంబంధించి ఉత్తర్వులు వచ్చి ఆరు నెలలు గడిచినప్పటికీ నేటి వరకు మార్గదర్శకాలు ఖజానాధికారులకు జారీచేయలేదని తెలిపారు. వెంటనే స్పందించి మార్గదర్శకాలు జారీచేసి సిపిఎస్ బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు. 1.18 లక్షల కుటుంబాల సమస్యగా ఉన్న సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. ఈ విషయం తన దృష్టిలో ఉందని, పరిశీలిస్తానని హామీ ఇచ్చినట్లు అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వి.వి.రాజేంద్రప్రసాద్ తెలిపారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో ఎపి మున్సిపల్ ఎంప్లాయీస్ మినిస్టీరియల్ అసోసియేషన్ అదనపు కార్యదర్శి పి.వి.కళ్యాణ్, ఎగ్జిక్యూటివ్ మెంబరు సాయినరసింహారావు, అనిల్‌కుమార్, కిరణ్‌కుమార్, వి.కృష్ణసాయి, సిపిఎస్ ఉద్యోగులు ఉన్నారు.

19 నుంచి సిపిఎం తూర్పుకృష్ణా ప్రథమ మహాసభలు

కూడా ఇవ్వడానికి సుముఖ్యంగా లేరన్నారు. నాగాయలంక, కోడూరు మత్స్యకారుల సమస్యలపై పరిష్కారానికి పోరాటం జరుగుతోందని, చుక్క భూములు చట్టం తెచ్చి పట్టాదారులకు తెలియకుండా అడంగల్‌లో పేర్లు మార్చి రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకునేందుకు కుయుక్తులు పన్నిందన్నారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.నరసింహారావు, గుడివాడ ఏరియా కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం తూర్పుకృష్ణా కార్యదర్శి మురాల రాజేష్, సిఐటియు డివిజన్ కార్యదర్శి కె.సుబ్బారావు, నాయకులు వేశపోగు యేషయ్య తదితరులు పాల్గొన్నారు.

చెంబుకు శవయాత్ర

పెనుగంచిప్రోలు: ఆత్మగౌరవ దీక్ష కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో శనివారం అధికారులు, ప్రజాప్రతినిధులు చెంబుకు శవయాత్ర నిర్వహించి స్థానిక మునేటిలో పూడ్చిపెట్టారు. చెంబు చచ్చింది, ఆత్మగౌరవం బతికింది అనే నినాదంతో జరుగుతున్న ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లు వినియోగించుకోవాలని కోరారు. గ్రామ ఉపసర్పంచ్ చింతల వెంకట సీతారామయ్య, పంచాయతీ కార్యదర్శి ఎంవై దాస్, మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్‌బాబు, కాకాని హరిబాబు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు చెక్కులు

పెనుగంచిప్రోలు: మండల పరిధిలోని లింగగూడెంలో సర్పంచ్ బుద్దవరపు సుభద్ర, సుబ్బాయిగూడెంలో సర్పంచ్ సుకాసి మోహనరావు అధ్యక్షతన గ్రామసభలు జరిగాయి. ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్(తాతయ్య) లబ్ధిదారులకు వివిధ రకాల చెక్కులను పంపిణీ చేశారు. ఎంపిపి వెల్ది జ్యోతి, జెడ్పీటీసీ గింజుపల్లి శ్రీదేవి, తహశీల్దార్ కె.నాగేశ్వరరావు, ఎంపిడిఒ వై.శ్రీనివాసరెడ్డి చంద్రన్న కానుకలను పంపిణీ చేశారు. ప్రత్యేకాధికారి ఈశ్వరరావు, వివిధ శాఖాధికారులు పాల్గొన్నారు.

జంగిల్ క్లియరెన్స్

పెనుగంచిప్రోలు: స్థానిక పోలీస్‌స్టేషన్ సెంటర్ నుంచి మునేరు కాజ్‌వేకు వెళ్లే రహదారి పక్కనున్న ఖాళీ స్థలంలో విపరీతమైన కంప, ముళ్ళచెట్లు పెరిగి అస్తవ్యస్తంగా మారింది. ఉపసర్పంచ్ చింతల వెంకట సీతారామయ్య ఆధ్వర్యంలో శనివారం జెసిబితో ఆ స్థలం మొత్తం జంగిల్ క్లియరెన్స్ చేసి శుభ్రపరిచారు. అడిగిన వెంటనే ఖాళీస్థలాన్ని శుభ్రపరిచిన ఉప సర్పంచ్‌ను ఆ ప్రాంత వాసులు అభినందించారు.

ముస్లిముల నిరసన

నందిగామ : రాజమండ్రిలో మసీదులో మౌజన్ హత్యను నిరసిస్తూ నందిగామ ముస్లిం మత పెద్దలు నిరసన తెలియజేస్తూ నందిగామ తహశీల్దారు కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు.

సంక్షేమానికి అధిక ప్రాధాన్యత

నందిగామ : మహిళా సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత కల్పిస్తుందని నందిగామ ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య, విజయవాడ సబ్ కలెక్టర్ హరీష్‌లు అన్నారు. నందిగామ నగర పంచాయతీ పరిధిలో 10, 11 వార్డుల్లో, మండలంలోని అంబారుపేట, కంచల, ఐతవరంలో గర్భిణులకు సీమంతాలు చేసి చీరెలు పంపిణీ చేశారు. యార్డు చైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు, టిడిపి పట్టణ అధ్యక్షులు కొండూరు వెంకట రమణ, 10వ వార్డు టిడిపి అధ్యక్షులు పులవర్తి కోటేశ్వరరావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

నేడు సాగర్ జలాలు రాక

జగ్గయ్యపేట : జగ్గయ్యపేట పరిధిలోని డివిఆర్ బ్రాంచి కెనాల్‌కు సాగర్ జలాలు రానున్నాయని ఎన్ఎస్‌పి సూపరింటెండెంట్ ఇంజనీరు వెంకట రమణ తెలిపారు. స్థానిక పులిచింతల అతిథిగృహంలో నీటి విడుదలపై ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్ శనివారం ఇంజనీరింగ్ అధికారులు, సాగునీటి సంఘాల ప్రతినిధులతో శనివారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ప్రాధాన్యత ప్రకారం మొదటగా మిరపగా, మొక్కజొన్న పంటలకు నీరు వాడుకోవాలని తర్వాత మాత్రమే మిగతా రైతాంగం మిగతా పంటలకు వినియోగించుకోవాలని సూచించారు. ఎన్ఎస్‌పి డిఇ శ్రీనివాస్, జెఇలు, నీటి సంఘాల నాయకులు వేగినేటి గోపాలకృష్ణమూర్తి, నలజాల రాము, పెనుగంచిప్రోలు మండల టిడిపి అధ్యక్షులు చింతల సీతారామయ్య, రావూరి శ్రీనివాసరావు, ఇంజం రామారావు, కాసరగడ్డ రామకృష్ణ, ఎన్.కృష్ణ పాల్గొన్నారు.

11న అదనపు కోర్టు భవనాలు ప్రారంభం

జగ్గయ్యపేట : రూ.28 లక్షల వ్యయంతో నిర్మించిన అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు భవనాలను ఈ నెల 11వ తేదీన సాయంత్రం 5 గంటలకు ప్రారంభించబోతున్నట్లు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎం.అంజని ప్రియదర్శిని శనివారం తెలిపారు. హైదరాబాద్ హైకోర్టు నుండి డిజిటల్ స్క్రీన్‌పై కృష్ణాజిల్లా పోర్టు పోలియో జడ్జి వి.రామసుబ్రమణ్యశ్వరన్ కోర్టు భవనాలను లాంఛనంగా ప్రారంభించనున్నారని ఆమె తెలిపారు. ఇందుకు సంబంధించి శనివారం కోర్టు భవనాలను 12వ ఎడిషనల్ డిస్ట్రిక్టు అండ్ సెషన్స్ జడ్జి వేణుగోపాలరావు(విజయవాడ), 16వ అడిషనల్ జిల్లా సెషన్స్ జడ్జి బి.పాపిరెడ్డి(నందిగామ), అవనిగడ్డ ఎడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి సిహెచ్ అమర రంగేశ్వరరావులు విచ్చేసి నూతన భవనాలను పరిశీలించారు. బార్ అధ్యక్షులు వెంకట్రామయ్య, న్యాయవాదులు కాసరగడ్డ నాగేశ్వరరావు, జూనెబోయిన శ్రీనివాసరావు, ఎం.బసవయ్య, కార్యదర్శి పిఎల్ నరసింహారావు, కరణం నరసింహారావు, పసుపులేటి సత్య శ్రీనివాస్, మదు, విజయకుమారి తదితర న్యాయవాదులు సమీక్షా సమావేశం నిర్వహించారు.

ముగ్గుల పోటీలు

జగ్గయ్యపేట : సమరత ఫౌండేషన్ జగ్గయ్యపేట ఆధ్వర్యంలో శనివారం ఇంటూరి సూరయ్య బైపాస్ రోడ్డులో జన్మభూమి - సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహించారు. మహిళలు ఉత్సాహంతో ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారు. ఫౌండేషన్ మండల కన్వీనర్ పోలంపల్లి రాధ, కో - కన్వీనర్ అనపర్తి పద్మ, గోనెల పద్మ, ములుగు వాణిశ్రీ, అల్లి శివకుమారి, ఎ.లలిత ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు. విజేతలైన అమృత వర్షిణి, దొడ్డాలపు వాణి, నిమ్మకూరు లక్ష్మీ అనే మహిళలు వరుస మూడు స్థానాలు గెలుపొందగా కన్సలేషన్ బహుమతులను శ్రీదేవి అందుకున్నారు. సంక్రాంతి హరిదాసు కీర్తనలు ముగ్గుల పోటీలకు హైలెట్‌గా నిలిచాయి.

గ్రంథాలయానికి పుస్తకాలు వితరణ


జగ్గయ్యపేట : పట్టణంలోని గ్రేడ్-1 గ్రంథాలయానికి పోటీ పరీక్షలకు సంబంధించిన రూ.6000 విలువ చేసే పుస్తకాలను శనివారం పట్టణ బిడిపిఎస్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ నిర్వాహకులు సముద్రాల రామారావు, ఆయన కుమారుడు ఎస్‌వి



సత్యనారాయణ ప్రసాద్ శనివారం అందజేశారు. పుస్తకాలను గ్రంథాలయ అధికారిణి వేములపల్లి రజనికి అందజేయగా ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

కుళాయిలు పునరుద్ధరించాలని టిడిపి ధర్నా

జగ్గయ్యపేట : పట్టణంలో 8, 9, వార్డుల్లో ఏర్పాటుచేసిన పబ్లిక్ కుళాయిలను పునరుద్ధరించాలని కోరుతూ టిడిపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ యలమంచిలి రాఘవేంద్రరావు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు ముస్లింమైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ సత్తార్, ఎన్‌టిఆర్ సర్కిల్ వద్ద టిడిపి నాయకులు ధర్నా చేశారు.



నిరసన తెలియజేస్తున్న టిడిపి నాయకులు

కుళాయిలను తెలుగుదేశం వారు ప్రారంభించారన్న అక్కసుతో అధికార పక్షం వారే తొలగించి ఉంటారని ఆరోపించారు. వెంటనే కుళాయిల పునరుద్ధరణకు మున్సిపల్ ఛైర్మన్ చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు మేకా వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ గుంజా ఏడుకొండలు, కొరకూటి సైదులు, మైనార్టీ నాయకులు షేక్ నూరుద్దీన్, సైదా, ఇజాజ పాల్గొన్నారు.

ఎన్నికల హామీలకు విరుద్ధంగా చంద్రబాబు పాలన

వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సామినేని ఉదయభాను

ప్రజాశక్తి-జగ్గయ్యపేట రూరల్

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకు విరుద్ధంగా రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో చంద్రబాబు పాలన సాగుతోందని వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఆ పార్టీ విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి సామినేని ఉదయభాను విమర్శించారు. జగ్గయ్యపేట రూరల్ మండలం కె.అగ్రహారంలో రచ్చబండ, పల్లె నిద్ర శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ తమ పార్టీ అధికారంలోకి వస్తే రైతు భరోసాతో ప్రతి రైతు కుటుంబానికి నేరుగా రూ.50 వేలు, ఏటేటా రూ.12,500 చొప్పున అందజేస్తామన్నారు. డ్వాక్రా మహిళలకు పావలా వడ్డీకే పూర్తి స్థాయి రుణాలు అందిస్తామన్నారు. టిడిపి ప్రభుత్వం రూ.3000 కోట్లతో ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేస్తామని ప్రకటించినా ఆచరణకు నోచుకోలేదన్నారు. అమ్మ ఒడి కార్యక్రమం క్రింద భూమి లేని నిరుపేద కుటుంబాలకు పిల్లల చదువుకు ప్రతి కుటుంబానికి సంవత్సరానికి రూ.20 వేలు నేరుగా తల్లుల చేతులకు ఇస్తామని తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇస్తామన్నారు. అర్హులైన వారందరికీ పింఛన్లను ఏ కమిటీతో సంబంధం లేకుండా రూ.1000 నుంచి రూ.2000కు పెంచి ప్రతి ఒక్కరికీ అందేలా చూస్తామన్నారు. రూ.15 వేల కోట్లతో డ్వాక్రా సంఘాల వారికి వైఎస్ఆర్ ఆసరా పథకం ఏర్పాటు చేస్తామని చెప్పారు. తెలుగుదేశం ప్రభుత్వం పోలీసు కాపలాల మధ్య జన్మభూమిని నిర్వహిస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తోందని విమర్శించచారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ చేయటం లేదన్నారు. నిరుద్యోగ భృతి ఊసే లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఐదుమళ్ల నాగేశ్వరరావు, వీరబాబు, వంకాయాలపాటి శ్రీనివాసరావు, తిరుపతిరావు, చిలుకూరి శ్రీనివాసరావు, ముత్యాల వెంకటాచలం, అన్నాబత్తుల శ్రీనివాసరావు, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.



గ్రామస్తులతో మాట్లాడుతున్న సామినేని ఉదయభాను

కోడి పందేలు కఠిన చర్యలు : డిఎస్‌పి

నందిగామ : సంక్రాంతి పండుగ పురస్కరించుకుని కోడి పందేలు, పేకాట, గుండాట నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నందిగామ డిఎస్‌పి టి.రాధేష్ మురళీ హెచ్చరించారు. శనివారం రాత్రి స్థానిక కమ్మ కళ్యాణ మండపంలో నందిగామ పట్టణ ప్రజలకు కోడి పందేలు, పేకాట, జూదం, గుండాట తదితర అసాంఘిక ఆటలపై అవగాహన కల్పించారు. పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. సిసి కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు.

అన్ని రంగాల్లో కృష్ణాజిల్లా అగ్రగామి : యనమల



ప్రజాశక్తి - మచిలీపట్నం

అన్ని రంగాల్లో అగ్రగామి కృష్ణాజిల్లా అని రాష్ట్ర ఆర్థిక శాఖామంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. స్థానిక 19వ వార్డు ప్రభుత్వ రాంజీ హైస్కూల్ ఆవరణలోనిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుక పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధిహామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవడంలో వ్యవసాయరంగం వృద్ధిలో నెంబర్‌వన్ స్థానంలో ఉందని అన్నారు. జిల్లాను నెంబర్‌వన్ స్థానంలో నిలపడానికి కృషిచేసిన కలెక్టర్ బి.లక్ష్మీకాంతంను మనస్ఫూర్తిగా అభినందించారు. ఈ ప్రాంత అభివృద్ధికి ముడ ఏర్పాటుతో పాటు త్వరలో పోర్టు పనులు ప్రారంభం కావడం పారిశ్రామిక రంగం అభివృద్ధి చెందేందుకు అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. ఆనాడు కీర్తిశేషులు ఎన్‌టిఆర్ మహిళలకు రాజకీయాల్లో మొట్టమొదటిసారిగా రిజర్వేషన్లు కల్పించడంతో నేడు మహిళలు జిల్లా, మండల పరిషత్ చైర్మన్లు, అధ్యక్షులు, జడ్‌పిటిసిలు, సర్పంచ్‌లుగా ఎన్నిక అవుతున్నారన్నారు. గత ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు డ్వాక్రా సంఘాలకు రూ.10 వేల కోట్ల రుణమాఫీ చేశామన్నారు. దీనిలో రూ.7300 కోట్లు డ్వాక్రా సంఘాలకు పంపిణీచేయగా రూ.700 కోట్లు వడ్డీ నిమిత్తం ఇవ్వనున్నామన్నారు. మరో రూ.2000 కోట్లు త్వరలో డ్వాక్రా సంఘాలకు అందించనున్నట్లు తెలిపారు. జనాభాలో 50 శాతం ఉన్న మహిళలందరూ సంపాదనపరులు కావాలని ముఖ్యమంత్రి ఆకాంక్ష అన్నారు. రాష్ట్ర జలవనరుల శాఖామంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ మార్చిలో బందరు పోర్టు నిర్మాణ పనులు ప్రారంభమౌతాయని తెలిపారు. సభకు అధ్యక్షత వహించిన రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ బందరు నియోజకవర్గంలో 2.60 లక్షల జనాభాలో పది శాతం మంది 24 వేల మందికి పింఛన్లు అందిస్తున్నట్లు తెలిపారు. గృహనిర్మాణానికి సంబంధించి 2200 గృహాలు నిర్మించామని, పట్టణంలో 50 ఎకరాల్లో జీప్లస్-3 తరహాలో 6400 ఇళ్లకు భూమిపూజ చేయనున్నట్లు తెలిపారు. హిజ్రాలను ప్రత్యేకంగా గుర్తించి పింఛన్లు, ఇళ్లస్థలాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి క్యాబినెట్‌లో ప్రకటించారన్నారు. పార్లమెంటు సభ్యులు కొనకళ్ల నారాయణరావు, ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు మాట్లాడారు. తొలుత మంత్రులు కొల్లు రవీంద్ర, దేవినేని ఉమామహేశ్వరరావు, ఎంపి కొనకళ్ల నారాయణరావు రాంజీరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ బి.లక్ష్మీకాంతం, జాయింట్ కలెక్టర్ కె.విజయ, మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్, ఎఎంసి చైర్మన్ చిలంకుర్తి సుబ్రహ్మణ్యం, పార్టీ నాయకులు కొనకళ్ల జగన్నాథరావు, మాజీ ఎమ్మెల్యే బూరగడ్డ వేదవ్యాస్, కమిషనర్ ఎం.జస్వంతరావు, స్పెషల్ ఆఫీసర్ పి.వి.రమేష్‌కుమార్, కౌన్సిలర్ బేబి సరోజిని, కొండ్రు భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమిలో జిల్లాకు మొదటి ర్యాంక్ : కలెక్టర్

ప్రజాశక్తి - కలెక్టరేట్

జన్మభూమి నిర్వహణ తదితర అంశాలలో ఓవరాల్‌గా రాష్ట్రవ్యాప్తంగా జిల్లాకు మొదటి ర్యాంకు లభించిందని జిల్లాకలెక్టర్ బి.లక్ష్మీకాంతం వెల్లడించారు. శనివారం కలెక్టర్ బంగ్లా నుండి జిల్లా అధికారులతో




టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఇప్పటివరకు 67 వేలు అర్జీలు వచ్చాయని, వీటిని మీకోసంలో 47 వేలు అప్‌లోడ్ చేసినప్పటికీ ఉపయోగం లేకుండాపోయిందని రియల్‌టైమ్ గవర్నెన్స్ వెబ్‌సైట్‌లో కేవలం 16 వేలు మాత్రమే అప్‌లోడ్ చేయడం పట్ల జిల్లా కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు. శనివారం ఉదయం ముఖ్యమంత్రి నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో ఈ అంశం లేవనెత్తారన్నారు. దీనిపై గంటగంటకు సమీక్షిస్తున్నామన్నారు. విజయవాడ కార్పొరేషన్‌కు సంబంధించి 7000 పిటిషన్లు అప్‌లోడ్ కావాల్సి ఉందని, వేగం పెంచాలన్నారు. అప్‌లోడ్ చేయడానికి మొబైల్ యాప్ బాగా వినియోగించాలని కలెక్టర్ సూచించారు. ఆర్థికేతర అంశాల్లో పాతవి 4200 గ్రీవెన్స్ ఆదివారంలోగా పరిష్కారం చేయాలన్నారు. జన్మభూమిలో 9 అంశాలను నాలుగు ర్యాంకులు సాధించామన్నారు. ఆరోగ్యం-ఆనందం, జన్మభూమి-మాఊరు అంశాల్లో మొదటిస్థానం, విద్య-వికాసం రెండోస్థానం, సాధికార మిత్ర 7వ స్థానం పొందామని, ఓవరాల్‌గా మొదటి ర్యాంకు వచ్చిందన్నారు. ఇందుకోసం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ, కృత్తివెన్ను మండలం గరికిపూడి గ్రామ ప్రత్యేకాధికారికి అవార్డులు ఇస్తున్నట్లు తెలిపారు. సరిగా అప్‌లోడ్ చేయని వారికి షోకాజ్ నోటీసులు ఇస్తున్నామన్నారు.
జన్మభూమి యాక్టివిటీ-ఎ, బి ప్రోఫార్మాలు గ్రామసభ పూర్తికాగానే రియల్‌టైమ్‌లో అప్‌లోడ్ చేయాలని కంప్యూటర్ నిపుణులను వెంటదీసుకొని వెళ్లాలని సూచించారు. తొలుత జిల్లా కలెక్టర్లతో ముఖ్యమంత్రి నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 360 ఎకరాల్లో చంద్రన్న ఆప్కాబ్ రైతుల క్షేత్రాలు అభివృద్ధి చేయాలని ప్రణాళికలు రూపొందిస్తున్నామని, మత్స్యరంగంలో అత్యధిక తలసరి ఆదాయం లభిస్తుందని ముఖ్యమంత్రికి వివరించారు. ఈ కాన్ఫరెన్స్‌లో డిఆర్‌ఓ బి.ఆర్.అంబేద్కర్, ఆర్‌డిఓ జె.ఉదయభాస్కర్, మున్సిపల్ కమిషనర్ ఎం.జస్వంతరావు, సిపిఓ జగన్మోహనరావు, డిఇఓ శర్మ పాల్గొన్నారు.

రేపటి నుంచి శ్రీ తిరుపతమ్మ రంగుల మహోత్సవాలు

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు

రాష్ట్రంలోనే ప్రసిద్ధి గాంచిన శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారి రంగుల మహోత్సవాలు ఈ నెల ఎనిమిదోతేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఏర్పాట్లను ఇప్పటికే ఆలయ అధికారులు, వివిధ శాఖాధికారులు పూర్తిచేశారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే అమ్మవారి రంగుల మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. కొన్ని వందల సంవత్సరాల నుంచి వస్తున్న ఆనవాయితీ ప్రకారం రెండు సంవత్సరాలకు ఒకసారి శ్రీగోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారితో సహా పరివార దేవతా మూర్తులు రంగుల మహోత్సవం నిమిత్తం పెనుగంచిప్రోలు నుంచి జగ్గయ్యపేటకు భారీ ఊరేగింపుతో వెళ్తాయి. జగ్గయ్యపేటకు చేరుకున్న దేవతా మూర్తులకు ఆనవాయితీగా వస్తున్న ఆచారం ప్రకారం జగ్గయ్యపేట పట్టణానికి చెందిన నకాసి కుటుంబం వారు రంగుల మహోత్సవం నిర్వహిస్తూ ఉంటారు. ఈ ఉత్సవాలను తిలకించేందుకు పెద్దసంఖ్యలో ప్రజలు, భక్తులు తరలివస్తారు. సోమవారం శ్రీ తిరుపతమ్మ అమ్మవారు పరివార దేవతామూర్తులు రంగుల మహోత్సవం నిమిత్తం ఉదయం 6:24 గంటలకు అమ్మవారి ఆలయం వద్ద నుంచి భారీ ఊరేగింపుగా బయలుదేరుతారు. గ్రామానికి చెందిన రజకులు ఈ విగ్రహాలను అత్యంత భక్తిశ్రద్ధలతో శిరస్సుపై ఉంచుకుని డమరుకలు, మేళతాళాలు, వివిధ నృత్యకళా ప్రదర్శనల నడుమ ఉత్సవం ప్రారంభమవుతుంది. అమ్మవారి ఆలయం వద్ద నుంచి ప్రారంభమైన ఈ ఉత్సవం మధ్యాహ్నం 3 గంటల సమయానికి పడమటి బజారులో ఉన్న అమ్మవారి రంగుల మండపం వద్దకు చేరుకుంటాయి. ఇప్పటికే అధికారులు అమ్మవారి రంగుల మండపంలో వివిధ రంగులతో విద్యుద్దీపాలతో ముస్తాబు చేశారు. రంగుల మంటపం వద్దకు చేరుకున్న అమ్మవారిని పరివార దేవతా మూర్తులకు ప్రత్యేకమైన పూజలు, అలంకరణలు నిర్వహించిన అనంతరం రాత్రి తొమ్మిది గంటలకు లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక చేయబడిన గ్రామానికి చెందిన రైతుల 11 ఎడ్లబళ్ళపై దేవతా మూర్తుల విగ్రహాలను ఉంచుతారు. లాటరీ పద్ధతిలో ఎంపికైన 11 మంది రైతులు వారి వారి ఎద్దుల బళ్ళను గజమాలలతో, విద్యుద్దీపాలతో శోభాయమానంగా అలంకరించుకుని రంగుల మండపం వద్దకు చేరుకుంటారు. వరుస క్రమంలో ఉంచిన 11 ఎడ్ల బళ్ళపై అమ్మవారితో సహా పరివార దేవతా మూర్తులను ఒక్కొక్క బండిపై ఉంచి ఊరేగింపుగా బయలుదేరుతారు. ఈ ఉత్సవం రాత్రి 12 గంటలకు మక్కపేట గ్రామానికి చేరుకుంటాయి. చిల్లకల్లు మీదుగా మంగళవారం ఉదయం 8 గంటలకు అమ్మవారు, పరివార దేవతా మూర్తులు జగ్గయ్యపేట రంగుల మంటపం వద్దకు చేరుకుంటారు. ఈ గ్రామాలకు వెళ్లే సమయంలో భక్తులు అమ్మవారి ఎద్దుల బళ్ళకు అడుగడుగునా వార్పు పోసి కొబ్బరికాయలు కొడుతూ వారి వారి మొక్కుబడులు చెల్లించుకుంటూ ఉంటారు. అలా రంగుల మహోత్సవం నిమిత్తం జగ్గయ్యపేటకు చేరిన అమ్మవారు 20 రోజుల అనంతరం 29న ఉదయం 6:02 గంటలకు రంగుల మహోత్సవం పూర్తి చేసుకుని ప్రత్యేక పూజల అనంతరం మళ్లీ తిరుగుప్రయాణం ప్రారంభమవుతుంది. జగ్గయ్యపేట పట్టణం నుంచి చిల్లకల్లు, వత్సవాయి మండలం భీమవరం మీదుగా లింగగూడెం గ్రామానికి పల్లకీలు చేరుకుంటాయి. లింగగూడెం గ్రామానికి చేరుకున్న పల్లకీలు రాత్రి 10 గంటలకు ఊరేగింపుగా పెనుగంచిప్రోలు అమ్మవారి రంగుల మంటపం వద్దకు చేరుకుంటాయి. ఈ రంగుల మంటపం వద్ద వివిధ రకాల క్రతువులు నిర్వహించిన అనంతరం అమ్మవారి పరివార దేవతా మూర్తులకు ప్రత్యేక అలంకరణలు, ప్రత్యేక పూజలు నిర్వహించిన తదుపరి రథంపై అమ్మవారిని ఉంచి ఊరేగింపుగా బుధవారం ఉదయం 5 గంటలకు ఆలయానికి చేరుకుంటాయి. బుధవారం మాఘ శుద్ధపౌర్ణమి సంపూర్ణ చంద్రగ్రహణం కావడంతో ఉదయం 11 గంటలకు అన్ని దేవాలయాలను మూసివేసి (కవాటబంధనం) అదే రోజు రాత్రి పది గంటలకు ఆలయ సంప్రోక్షణ నిర్వహిస్తారు. ఫిబ్రవరి ఒకటో తేదీన మాఘశుద్ధ పాడ్యమి ఉదయం 6:06 గంటలకు అఖండ జ్యోతి స్థాపన, హోమగుండం ప్రజ్వలన జరుగుతాయి. అదేరోజు ఉదయం 8:16 గంటలకు అమ్మవారి దీక్షా స్వాముల తిరుముడి సమర్పన, దీక్షా స్వాములకు అన్నదాన కార్యక్రమం ప్రారంభం, రాత్రి 9:31 గంటలకు శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరుగుతుంది.

పెనుగంచిప్రోలులోని తిరుపతమ్మ ఆలయం





ఉషారామలో తెలుగమ్మాయి విజేతలకు బహుమతులు అందజేస్తున్న చైర్మన్ రామబ్రహ్మం తదితరులు



బలవంతపు వసూళ్లు ఆపు చేయాలి

గన్నవరం : అక్రమంగా డెల్టా షుగర్ కర్మాగారాన్ని మూసేయడమే కాకుండా బలవంతంగా రైతుల నుంచి బాకీ వసూళ్లకు పూనుకోవడం దుర్మార్గమని ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డిఎస్.ప్రసాద్ అన్నారు. శనివారం స్థానిక సంఘ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ చెరకు సాగు సమయంలో ప్రోత్సాకాలుగా అందించిన ఎరువులు, పురుగుమందులు, ఇతర వనరుల ఖరీదును రైతుల అగీకారం లేకుండా బలవంతంగా వసూలు చేయాలని కేన్ కమీషనర్ ఆదేశాలు ఇవ్వడం దారుణమన్నారు. ఫ్యాక్టరీని మూసి వేయవద్దని రైతులు, రాజకీయ పక్షాలు, రైతు సంఘాలు, కార్మికులు పెద్ద ఎత్తున ఆందోళన జరిపినా యాజమాన్యం గానీ, ప్రభుత్వం గానీ పట్టించుకోలేదన్నారు. కర్మాగారం మూసేయకుండా అడ్డుపడలేని కేన్ కమీషనర్ బకాయిల వసూళ్లకు ఆసక్తి చూపడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. యాజమాన్యంతో కుమ్మక్కై ఈవిధమైన చర్యలకు పాల్పడుతుందని విమర్శించారు. ఫ్యాక్టరీ యాజమాన్యం రైతులతో చర్చించినపుడు బకాయిలు మినహాయింపు ప్రస్తావనే రాలేదని, ఒక సందర్భంలో బకాయిలు అడగమనే మాట చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ఆ విషయంమర్చిపోయి చెరకు లోలిన సొమ్ములో బకాయిలు మినహాయించాలనిచెప్పడం సరికాదన్నారు. యాజమాన్యం తన తీరు మార్చుకోకుంటే రైతులతో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు దీనిపై జోక్యం చేసుకుని యాజమాన్య తీరును నియంత్రించాలని కోరారు. రైతులు ఎవ్వరూ బకాయిలు కట్టోదని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆ సంఘం నాయకులు ఆవుటపల్లి సుబ్బారావు, సురగాని సాంబశివరావు పాల్గొన్నారు.

ముగిసిన ఉషారామ యువర్‌ఫెస్ట్

ఉంగుటూరు : విద్యార్థులను సంపూర్ణ వ్యక్తిత్వం గల వ్యక్తిగా తీర్చిదిద్దే లక్ష్యంతో యువజనోత్సవాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఉషారామ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ సుంకర రామబ్రహ్మం అన్నారు. కళాశాలలో రెండురోజులుగా జరిగిన యువర్‌ఫెస్ట్-2018 శనివారంతో ముగిసింది. విజేతలకు బహుమతులు చైర్మన్ చేతులు మీదుగా అందజేశారు. ఉషారామ ఐటి విద్యార్థి మహ్మద్ ఖుద్దూస్ ప్రతిష్టాత్మకమైన ఇంజనీర్‌కా మహాసంగ్రామ్ విజేతగా నిలిచి రూ.50వేలు బహుమతి అందుకున్నాడు. రెండో బహుమతి రూ.25 వేలు విగ్నేష్ అందుకోగా, ధనేకుల కళాశాలకు చెందిన జాహ్నవి రూ.15వేలు గెలుచుకున్నారు. యువకులలో సమగ్ర వ్యక్తిత్వ సౌందర్యం కోసం నిర్వహించిన మిస్టర్ ఫర్‌ఫెక్ట్ విజేతగా వికాస్ కళాశాలకు చెందిన బి.దివ్యరాజా గెలుచుకున్నాడు. స్పాట్ ఫొటోగ్రఫీ పోటీలలో గుడివాడ వికెఆర్ అండ్ వివిఎన్‌బి ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఎ.వెంకట్,పాటల పోటీలలో ఏలూరు ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన బి.జి విక్రాంత్,అమృతసాయి ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఎ.ఐశ్వర్య,తెలుగువెలుగు పోటీలలో షేక్ సుహేల్,షార్ట్ ఫిల్మ్ పోటీలలో ఉషారామకు చెందిన ఎం.వెంకటసాయికుమార్ విజేతలుగా నిలిచారు.డాన్స్ పోటీలలో ఆంధ్ర లయోలా ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన పి.కృష్ణమూర్తి,ఉషారామకు చెందిన బి.సాయిలక్ష్మీలు విజేతలుగా నిలిచారు.ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన తెలుగమ్మాయి పోటీలలో వి.మానస మొదటి బహుమతి,ఎ.నిత్యసహస్ర రెండో బహుమతి,పి.మానుష మూడో బహుమతి గెలుచుకున్నారు.డాక్టర్ రావెళ్ళ లక్ష్మీ ఈ పోటీలకు న్యాయనిర్ణేతగా విచ్చేశారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
కృష్ణా
ఆదివారం 7 జనవరి 2018

నిలిచిన కొనుగోళ్లు..బోసిపోతున్న లోగిళ్లు..

- సుబాబుల్ విక్రయాల్లేక ఇబ్బందులు
- ఆర్‌సి ద్వారా ఫీల్డు లోడింగ్ చేస్తున్న కంపెనీలు
- ఈ సారి సంక్రాంతి వాతావరణం లేదంటున్న రైతులు

ప్రజాశక్తి - నందిగామ

పశ్చిమకృష్ణాలో సుబాబుల్ కొనుగోళ్లు నిలిచిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనీస గిట్టుబాటు ధర లేక అప్పుల పాలై ఆర్థిక ఇబ్బందులకు గురౌతున్నామని, ఆత్మహత్యలే శరణ్యమని రైతులు ఆందోళన చెందుతున్నారు. మరోవైపు సుబాబుల్ పంటను కొనుగోలు చేయకుండా ఉద్యానపంటలు వేసుకోవాలంటూ ప్రభుత్వం, పాలకులు రైతులకు ఉచిత సలహాలు ఇస్తోంది. సంక్రాంతి పండగ వచ్చేసింది. కానీ, సుబాబుల్ కర్ర కొనుగోళ్లు నిలిచిపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. పేపర్ పరిశ్రమలు స్థానికంగా కర్ర కొనుగోలు చేయకుండా తెలంగాణా రాష్ట్రంలో ఆర్‌సి ద్వారా కర్ర కొనుగోలు చేస్తూ రైతులను నిలువునా దోచుకుంటున్నారు. గతేడాది వేల టన్నుల్లో కర్ర కొనుగోలు చేస్తే ఈ ఏడాది కనీసం వందల టన్నుల్లో కూడా కర్ర కొనుగోలు చేయకుండా కంపెనీలు దోబూచులాడుతున్నాయి. అరకొరగా కొనుగోలు చేసే కర్ర కూడా ఎఎంసి గుర్తించిన డంపింగ్ యార్డుల వద్ద కొనుగోలు చేయకుండా ఆర్‌సి ద్వారా ఫీల్డు లోడింగ్ చేస్తూ కంపెనీలు రైతులను నిలువునా దోచుకుంటున్నాయి. ఎఎంసి గుర్తించిన వే బ్రిడ్జి దగ్గర సుబాబుల్ కర్రను కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

దశాబ్ద కాలంగా జిల్లాలో సుబాబుల్ రైతులు అనేక పోరాటాలు నిర్వహించి సుబాబుల్ ధరను పెంచుకున్నారు. నందిగామ ప్రాంతంలో పెంచుకున్న ధర రూ.4400 రాష్ట్ర వ్యాప్తంగా ఒకే ధర అమలవుతోంది. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 2015లో సుబాబుల్ ధర టన్నుకు 200లు పెంచి రూ.4,600లకు పేపరు కంపెనీలు కొనుగోలు చేయిస్తామని చెప్పి ఇంత వరకు అమలు పర్చలేకపోయింది. కానీ పేపరు కంపెనీల ప్రయోజనం కోసం రైతుల ఐక్యతకు గండి కొట్టే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఏ జిల్లాకు ఆ జిల్లా ధర నిర్ణయించుకొనే విధంగా జిఓ నెం. 143 తీసుకురావటంతో దానిని అడ్డు పెట్టుకుని పేపరు కంపెనీలు ప్రకాశం జిల్లాలో రూ.400 ధర తగ్గించి 4 వేలకు కొనుగోలు చేసి రైతులను దోచుకుంటున్నారు. అది చాలదనన్నట్లుగా జిఓ నెం.493 తెచ్చి ప్రయివేటు ట్రేడర్స్‌కు అనుమతి ఇవ్వటంతో రైతులు నష్టపోతున్నారు. ఫలితంగా కృష్ణాజిల్లాలో పేపరు కంపెనీలు కర్ర కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. ట్రాన్స్‌పోర్టర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఎదురు కిరాయి పేరుతో దోపిడీ చేస్తున్నారు. కర్ర కొనుగోలు చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తూ ధర తగ్గిస్తేనే కర్ర కొంటామని బ్లాక్‌మెయిల్ చేస్తున్నారు. ప్రభుత్వం కానీ, మార్కెట్ శాఖ కానీ పట్టించుకోకపోవటంతో సుబాబులు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.


రెండు నెలల క్రితం జరిగిన మంత్రి వర్గ ఉప సంఘంలో సుబాబులు బకాయిలు ప్రభుత్వం చెల్లిస్తామని హమీ ఇచ్చి ప్రజాప్రతినిధులు స్వీట్లు పంచుకుని బాణాసంచా కాల్చుకున్నప్పటికీ ఇంత వరకు రైతుల బకాయిలు విడుదల కాలేదు. అనేక సమావేశాలు జరిపి సరైన నిర్ణయం తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారు.



నందిగామ ఎఎంసి కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న రైతులు(ఫైల్)

ఆత్మహత్య చేసుకోవాలనిపిస్తోంది

శ్రీనివాసరావు, రైతు, ముప్పాళ్ల



ఏళ్లుగడుస్తున్నా సుబాబుల్ బకాయిలు రాకపోవటంతో ఆర్థిక ఇబ్బందులు పట్టి పీడిస్తున్నాయి. సుమారు రూ.5లక్షలు పైబడి బకాయిలు రావాల్సి ఉంది. ఇంటి చుట్టూ అప్పుల వారు తిరుగుతున్నారు. వచ్చే దారి లేదు. ఒక్కోసారి జీవితంపై విరక్తి కలిగి ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచన వస్తోంది.

ఫీల్డు లోడింగ్‌ను అరికట్టాలి

ఈదర శ్రీనివాసరావు, రైతు నాయకులు దాములూరు



ఎఎంసిలు గుర్తించిన డంపింగ్ యార్డుల వద్ద కర్ర కొనుగోలు చేయకుండా కంపెనీలు దళారుల వద్ద కర్ర కొనుగోలు చేస్తూ రైతులను నిలువునా దోచుకుంటున్నారు. తద్వారా క్వింటాకు రూ.1500పైబడి నష్టం ఏర్పడుతోంది. కంపెనీలు, దళారులతో కుమ్మక్కై రైతులను మోసం చేస్తున్నారు.

ఎదురు కిరాయి పేరుతో దోపిడీ

తుమ్మల నాగేశ్వరరావు, రైతు సంఘం నాయకులు ముప్పాళ్ల



ఫీల్డులోడింగ్‌కు పాల్పడుతూ మరోపక్క ఎదురు కిరాయి పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. టన్నుకు రూ.700 నుండి 1000లకు పైగా అక్రమంగా రైతుల వద్ద నుండి వసూలు చేస్తున్నారు. రైతులను నిలువునా దోచుకున్నారు. పేపరు కంపెనీలు, దళారులు కుమ్మక్కై ఇష్టా రాజ్యంగా కర్ర కొనుగోలు చేస్తున్నారు.

రైతాంగ సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళన ఉధృతం

యార్లగడ్డ జోయ, సుబాబుల్ రైతు ఐక్య కార్యాచరణ కమిటీ కన్వీనర్



సుబాబుల్ రైతాంగ సమస్యలను పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా సుబాబుల్ రైతు ఉద్యమం చేపడతామని సుబాబులు రైతు ఐక్యకార్యచరణ కమిటీ కన్వీనర్ యార్లగడ్డ జోయ అన్నారు. సుబాబుల్‌కు ప్రత్యామ్నాయంగా ఉద్యాన పంటలు వేసుకోవాలని, ప్రభుత్వం రైతు అవగాహన సదస్సులు పెట్టడంలో అర్థం లేదు. ఉద్యాన పంటలు పండించుకున్న రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తామని ప్రభుత్వం హమీ ఇవ్వగలదా అని ప్రశ్నించారు. సుబాబుల్ పంట పండించుకున్న రైతులకు కనీస గిట్టుబాటు ధరలు కల్పించి రైతులను ఆదుకోవాలి. బకాయిలు తక్షణమే చెల్లించాలి.

మంత్రివర్గ ఉపసంఘంలో తీసుకున్న నిర్ణయాలు అమలు చేయరా..?

చనుమోలు సైదులు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు



సుబాబుల్ రైతాంగ సమస్యల పరిష్కారం కోసం రెండు నెలల క్రితం మంత్రి వర్గ ఉప సంఘంలో తీసుకున్న నిర్ణయాలను ప్రభుత్వం ఎందుకు అమలు చేయటం లేదు. ఇంతవరకూ బకాయిలు చెల్లించలేదు. రాష్ట్రవ్యాప్తంగా ఒకే ధర అమలు చేసి జిఓలు 143, 493 రద్దు చేస్తామని చెప్పారు. వాటిని రద్దు చేయకపోగా పాలకులు బంధువులకు ప్రయివేటు ట్రేడర్స్‌కు సుబాబులు కొనుగోళ్లను అప్పగిస్తున్నారు. రైతుల బకాయిలు చెల్లిస్తున్నామని పాలకులు స్వీట్లు పంచి బాణా సంచా కాల్చారు ఇంత వరకు ఒక్క రూపాయి కూడా రైతుల ఖాతాల్లో జమ కాలేదు. ఇదేనా రైతు ప్రభుత్వం..? ద్వంద్వనీతితో ప్రభుత్వం వ్యవహరించటం సరికాదు. రైతుల ప్రభుత్వం అని చెప్పుకుంటూ కంపెనీలకు కొమ్ముకాయవటం ఎంత వరకు సబబు.

ఆర్‌సి ద్వారా కొనుగోలు చేయకుండా అడ్డుకుంటున్నాం

చిరుమామిళ్ల శ్రీనివాసరావు, ఎఎంసి చైర్మన్, నందిగామ



నందిగామ ప్రాంతంలో ఆర్‌సి ద్వారా సుబాబుల్‌కర్ర కొనుగోలు చేయకుండా అడ్డుకుంటున్నాం. ఆర్‌సి ద్వారా కర్ర కొనుగోలు చేసే ప్రాంతాల్లో రైతులు ఆందోళనకు నా మద్దతు తెలుపుతా. ప్రభుత్వం మార్కెట్ ఫెడ్ ద్వారా కర్ర కొనుగోలు చేయటానికి ప్రయత్నిస్తున్నాను. జిఓ 143, 493 రద్దు చేయాలని మంత్రి సమావేశంలో నిర్ణయం తీసుకోవటానికి ఎంతో కృషి చేశాను. రాష్ట్రవ్యాప్తంగా ఒకే ధర అమలు చేయాలని కోరాం. ప్రభుత్వం సుబాబుల్ బకాయిలు రూ.6 కోట్లు విడుదల చేసింది. త్వరలో రైతులకు చెల్లిస్తాం. మంత్రి ఉమా సుబాబులు బకాయిల విడుదల కోసం శ్రమిస్తున్నారు. ఎస్‌పిఎం, మెయిన్స్ కంపెనీలు త్వరలో తెరవటానికి సిద్ధంగా ఉన్నాయి. ఆర్‌సి ద్వారా కర్రను తక్కువగా అమ్ముకుని మోసపోవద్దు. త్వరలో సుబాబులు రేటు పెరుగుతుంది. రైతులు ఆందోళన చెందవద్దు.



కర్ర ఎండిపోతోంది

బుగ్గినేని భాస్కరరావు, రైతు, కమ్మవారిపాలెం



కంపెనీలు కర్ర కొనుగోలు చేయకపోవటంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. పొలాల్లో కర్ర ఎదుగుదల వచ్చి ఎండిపోతోంది. కనీస గిట్టుబాటు ధర లేదు. ఏళ్ల తరబడి కర్ర పొలాల్లో ఉండటం వల్ల రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు. ఎకరానికి రూ.50 వేలు ప్రతి యేటా నష్టం వస్తోంది.

బకాయిలు రాక అప్పల పాలయ్యాను

నంబూరి సురేష్, రైతు (నవాబుపేట)



నాలుగు సంవత్సరాల నుండి సుబాబుల్ బకాయిలు రాక పోవడంతో అప్పుల పాలయ్యాను. సుమారు రూ.6లక్షలు వరకు ఎస్‌పిఎం కంపెనీ ద్వారా రావాల్సిన బకాయిలను ప్రభుత్వం ఇంత వరకు చెల్లించలేదు. ఇటీవల మంత్రి వర్గ ఉప సంఘంలో సుబాబుల్ బకాయిలు చెల్లిస్తామని మంత్రులు హమీ ఇచ్చినప్పటికీ ఇంతవరకూ కార్యరూపం దాల్చకపోవటం శోచనీయం.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న స్పీకర్ కోడెల, మంత్రులు యనమల రామకృష్ణుడు, దేవినేని ఉమా, కొల్లు రవీంద్ర,ఎంపి కొనకళ్ల నారాయణరావు



పావురాలను ఎగరేస్తూ..

మచిలీపట్నంలో యువ కెరటాలు దృశ్యమాలిక



మార్చ్‌ఫాస్ట్ నిర్వహిస్తున్న విద్యార్థులు





బుక్‌స్టాల్‌లో పుస్తకాలను పరిశీలిస్తున్న యువత

పుస్తక మహోత్సవ్‌లో నేడు...

పుస్తక ప్రదర్శనలో ఆదివారం సాయంత్రం జరిగే కార్యక్రమాల వివరాలు.

- మధ్యాహ్నం 3 గంటలకు పుస్తక మహోత్సవ్ ప్రాంగణంలోని సి.వి. సాహిత్య వేదికపై నవల - విమర్శ సాహిత్య కార్యక్రమం.
- సాయంత్రం 6 గంటలకు సి.వి. సాహిత్య వేదికపై దేవీప్రసాద్ చటోపాధ్యాయ శత జయంతి సభ.
- సాయంత్రం 7 గంటలకు ప్రజాశక్తి బుక్‌హౌస్ వారి పుస్తకాల ఆవిష్కరణ.
- రాత్రి 8 గంటలకు పుస్తక మహోత్సవ్‌లోని సి.వి. సాహిత్య వేదికపై యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ పుస్తకాల ఆవిష్కరణ.
- సాయంత్రం 6 గంటలకు అబ్దుల్ కలామ్ ప్రతిభా వేతికపై నన్ను ప్రభావితం చేసిన పుస్తకం అనే అంశంపై సదస్సు.

'తెలుగు పెద్దలు' పుస్తకానికి ఆదరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

స్వరాజ్య మైదానంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనలో మల్లాది వారి తెలుగు పెద్దలు పుస్తకం పలువురు ప్రముఖులతో పాటు యువతీ, యువకులను ఆకర్షిస్తోంది. తెలుగు పెద్దల పుస్తకంలో సమాచార పౌర సంబంధాల శాఖ అదనపు సంచాలకులు డాక్టర్ మల్లాది కృష్ణానంద్ మన



అధ్యాత్మికతకు, సాహిత్యానికి, సంస్కృతి, సంప్రదాయాలకు, రాజకీయ వారసత్వానికి పేరెన్నికగన్న 41 మంది తెలుగు ప్రముఖుల జీవితాలను ఆవిష్కరించారు. నాటి నుంచి నేటి తరం వరకు గల తెలుగు ప్రముఖుల జీవిత విశేషాలను సవివరంగా ప్రస్తుత తరాల వారికి ఈ పుస్తకం ద్వారా అందించడం జరిగింది. తెలుగు భాషలో ఇలాంటి పుస్తకాలు రావడం చాలా అరుదుగా భావించొచ్చు. 2012లో డాక్టర్ మల్లాది కృష్ణానంద్ తన తొలి రచన మన తెలుగు పెద్దలులో 125 మంది తెలుగు ప్రముఖుల వ్యవహార్‌శైలి, వారి సంస్కృతి, సంప్రదాయాల పట్ల అనుసరించిన పద్ధతులను అక్షర రూపంలో మలిచి తెలుగు ప్రజలకు అందించారు. తన రెండో రచన చరితార్థులు తెలుగు పెద్దలు పుస్తకంలో 116 మంది తెలుగు ప్రముఖుల విశేషాలను అందించారు. స్వాతంత్ర్యానికి పూర్వం, స్వాతంత్ర్యం తరువాత ఉన్న రాజకీయ నాయకులు, ఆధ్యాత్మిక గురువులు, సాహితీవేత్తలు, శాస్త్రవేత్తలు, జర్నలిస్టులు తదితరుల గురించి సోదాహరంగా ఇందులో వివరించడం జరిగింది. రచయిత అభిప్రాయంలో తెలుగు పెద్దలు పుస్తకంతో తెలుగు భాషలో మన తెలుగువారి గురించి రాయడం చాలా ఆత్మసంతృప్తినిచ్చిందని, భవిష్యత్ తరాలకు మన నాయకుల గొప్పతనాన్ని అందించడానికి ఇలాంటి ప్రయత్నం చేయడం జరిగిందన్నారు. అదే విధంగా ఇప్పటి వరకు ఇలాంటి పుస్తకాలు ఇంగ్లీష్, హిందీ మాధ్యమాలలోనే లభ్యమయ్యేవని, తెలుగులో మన తెలుగు పెద్దలు రచనతో ఆ గ్యాప్‌ను పూరించడం జరిగిందని తెలిపారు. అనాటి వ్యక్తుల జీవిత విశేషాలు తెలుసుకోవడం వల్ల నేటి తరం వారి స్ఫూర్తితో ముందుకు వెళ్లడానికి అవకాశం ఉందని పేర్కొన్నారు. వివిధ పోటీ పరీక్షలకు చదువుకునే అభ్యర్థులకు తెలుగు పెద్దల పుస్తకం చాలా ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ఈ రెండో రచన చేయడంలో ఈ చిన్న ప్రయత్నం తెలుగు ప్రముఖుల జీవిత విశేషాలను తెలుగు వారికి అందించడమే ప్రధాన లక్ష్యమన్నారు.

చాగంటి కోటేశ్వరరావు పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యంలో నగరంలోని స్వరాజ్య మైదాన్‌లో జరుగుతున్న పుస్తక మహోత్సవ్‌లో భాగంగా శనివారం సాయంత్రం బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు రచించిన శ్రీ లలితా సహస్రనామ స్తోత్రం పుస్తకావిష్కరణ జరిగింది. పుస్తకాని శాసన సభ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ ఆవష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావనను పెంచుకోవాలన్నారు. ప్రజలకు మనసు ప్రశాంతంగా ఉండేందుకు చాగంటి కోటేశ్వరరావు అనేక రచనలు పుస్తకాల ద్వారా అందిస్తున్నారని తెలిపారు. అనంతరం చాగంటి సోమయాజుల ప్రవచనాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమెస్కో బుక్ సెంటర్ అధినేత విజయకుమార్, పులువురు ప్రముఖులు పాల్గొన్నారు.



ప్రదర్శనలో ఉన్న పుస్తకాలు

అదరగొట్టిన క్యాట్ ఫ్యాషన్ షో

తొలిసారిగా పివిపిలో ప్రదర్శన
ట్రెడిషనల్ డ్రెస్, టై, సాక్స్‌తో ఆకట్టుకున్న క్యాట్స్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

క్యాట్ (పిల్లి) ఎదురువస్తే మంచిదికాదు.. అపశకుణం... అంటూ ఉంటూరు. పెట్స్‌లో ఒకటైన క్యాట్‌తో తొలిసారిగా ఎమ్.జి.రోడ్డులోని పివిపి మాల్ అధినేతలు క్యాట్ ఫ్యాషన్ షో శనివారం నిర్వహించారు. పెంచుకుంటున్న పిల్లులకు అందమైన దుస్తులు, టై, జ్యూయలరీ, సాక్స్ వంటివి అలంకరించి ఫ్యాషన్ షోలో పాల్గొన్నారు. డి.జె. పెర్షియన్, మిశ్య పెర్షియన్, కిత్తేన్స్, పెర్షియన్, పెర్షియన్ (పురుష), బ్రౌనీ, టర్కిష్ (స్త్రీ), స్నూఫీ, రోజీ, పారు వంటివి బ్రౌన్, వైట్, బ్లాక్, క్రీమ్, మల్టీకలర్స్‌లో ఉన్న 6 నెలల నుండి 6 సంవత్సరాలు ఉన్న వంటి జాతీ పిల్లులు ఉన్నాయి. పిల్లులను చూసిన వారందరికి ఇవి క్యాట్సా లేకా డాగ్స్ అనా సందేహం వచ్చింది. ప్రదర్శనలో పాల్గొనటానికి వచ్చిన వారందరూ పిల్లులతో కలిసి సెల్ఫీ దిగారు. ఈ సంధ్భంగా మాల్ మేనేజర్ అజయ్ బాబు మాట్లాడుతూ నగర ప్రజలను ఎదో ఒక ఎంటర్‌టైన్‌మెంట్ ఉండేందుకు తొలిసారిగా క్యాట్‌షో నిర్వహించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఫ్యాషన్ క్యాట్, బెస్ట్ ఫ్యాషన్ పెట్, విశేషంగా ఉన్న పిల్లికి ట్రోఫీలను అందజేసారు. కార్యక్రమానికి న్యాయ నిర్ణేతులుగా మాజీ కార్పొరేటర్ రామాయనపు నిర్మలా శ్రీనివాసు, రైటర్ అండ్ కాస్మోటాలజిస్ట్, కర్ణాటక రాష్ట్ర తెలుగు మహిళా కార్యదర్శి మాన్నెం సింధూ మాధురి, మాజీ జెడ్‌పి వైస్ ఛైర్‌పర్సన్ తాతినేని పద్మావతి, మాజీ కార్పొరేటర్ వై. పద్మావతి తదితరులు పాల్గొన్నారు.





సంక్రాంతి సంబరాల్లో భాగంగా బంటుమిల్లిలోని కొమ్మారెడ్డి టాలెంట్స్ హైస్కూల్లో శనివారం నిర్వహించిన రంగవల్లుల పోటోల్లో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థినులు

ఉత్సాహం ముగ్గయ్యింది..

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం

గ్రామసభల్లో మంత్రులు యనమల, దేవినేని, కామినేని

గుడివాడ : పేద ప్రజల సంక్షేమార్థం ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అందరికి అందేలా అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్సీ, జన్మభూమి ప్రొటోకాల్ ఇన్‌ఛార్జి బుద్దా వెంకన్న అన్నారు. శనివారం పట్టణంలోని 9, 10, 27, 28వార్డులల్లో, నోడల్ అధికార్లు శేషగిరిరావు, పాత్రుడుల ఆధ్వర్యంలో ఐదో విడత జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాతా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గర్భిణీలకు శ్రీమంతం నిర్వహించారు. రేషన్ కార్డులు, పింఛన్లు, చంద్రన్న కానుకలను లబ్ధిదారులకు అందజేశారు. మున్సిపల్ ఛైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, తూర్పుకృష్ణాడెల్టా ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ గుత్తా శివరామకృష్ణ(చంటి), ఆర్‌డిఒ ఎం.చక్రపాణి, కమిషనరు ఎం.గోపాలరావు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

మండవల్లి : రాష్ట్రానికి అదాయ వనరులైన చేపల పెంపకానికి అజ్యం కొల్లేరులో పుట్టిందని కానీ ఇక్కడ ప్రజలకు తిండి లేకుండా పోయిందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖామంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ అన్నారు. మండలంలోని పెనుమాకలంక గ్రామంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అంతకుముందు గ్రామస్తులు మంత్రి కామినేని శ్రీనివాస్‌ను సభాస్థలికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్, కైకలూరు ఎఎంసి ఛైర్మన్ తామర్ల శివకృష్ణ, చదలవాడ శేషగిరిరావు, పాలచర్ల శ్రీనివాస్‌చౌదరి, పెద్దిరెడ్డి శ్రీరంగదుర్గాప్రసాద్, మాజీ జడ్‌పిటిసి చింతపల్లి అంకినీడు పాల్గొన్నారు.

పామర్రు : సంక్షేమం, అభివృద్ధి తెలుగుదేశం ప్రభుత్వానికే సాధ్యమనే విషయాన్ని ప్రజలు విశ్వసిస్తున్నారని జల నవరుల శాఖామంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. కొండిపర్రులో సర్పంచ్ భుజవర్తి ఉదయ భాస్కరరెడ్డి అధ్యక్షతన జన్మభూమి-మావూరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి పనులను నూతన టెక్నాలజీ ద్వారా అర్హులకు అందిస్తూ అక్రమలకు టిడిపి ప్రభుత్వం అడ్డుకట్ట వేసిందన్నారు. 2018కి పోలవరం ప్రాజెక్టు నుంచి గ్రావిటీ ద్వారా నీటిని తెస్తామని 2009తో పోలవరం నిర్మాణం పూర్తిచేసి డెల్టాలో రెండు, మూడు పంటలు పండించడానికి అవకాశం కల్పిస్తా_మన్నారు. పామర్రు ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన మాట్లాడుతూ అర్హులకు సంక్షేమ పథకాలు అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఎంపిపి దగ్గుపాటి ఉష, ప్రత్యేక అధికారి సుబ్రహ్మణ్యం, కుదరవల్లి ప్రవీణ్‌చంద్ర, పామర్తి విజయశేఖర్, వీరాంజనేయులు, కిరణ్, ఎం. వెంకటరామిరెడ్డి, ఆర్టీఓ ఎన్.చక్రపాణి, డిఎస్‌పి మహేష్‌బాబు, తహశీల్దార్ ఎం.పద్మకుమారి, ఎండిఒ ఎన్. జానకీదేవి, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

కలిదిండి : గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని వైద్య ఆరోగ్య శాఖామంత్రి కామినేని శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలంలోని భాస్కరరావుపేటలో జరిగిన జన్మభూమి-మావూరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాస్కరరావుపేటలో నీరు-చెట్టు పథకం ద్వారా రూ.10 లక్షల వ్యయంతో మంచినీటి చెరువును నిర్మిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచ బాంకు నిధులు రూ.3.5 కోట్లతో భాస్కరరావుపేట నుంచి శాంతినగర్ వరకు రోడ్డు నిర్మాణ పనులు చేపడతామన్నారు. ఎస్‌డిఎఫ్ గ్రాంటు నిధులు రూ.20 లక్షలు గ్రామాభివృద్ధికి అందజేస్తామన్నారు. మట్టగుంట నుంచి నాగన్న చెరువు రోడ్డు నిర్మాణానికి రూ.2 కోట్లకు ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. అనంతరం ఆత్మగౌరవ దీక్షలో భాగంగా విద్యార్థులు నిర్వహించిన ర్యాలిలో పాల్గొన్నారు. టిడిపి నియోజక వర్గ ఇన్‌చార్జి జయమంగళ వెంకట రమణ, మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్, జడ్‌పిటిసి నున్నా రమాదేవి, వల్లభనేని శ్రీనివాసచౌదరి, తాడినాడబాబు, సర్పంచ్ ఎ.రమణ, పోకల జోగిరాజు, వల్లభనేని సత్యనారాయణ, అధికారులు పాల్గొన్నారు.

పమిడిముక్కల : 38వ డీలర్ షాపుకు డీలర్‌ను నియమించాలని ఐనపూరు గ్రామ ప్రజలు మండల తహశీల్దార్ రాజకుమారిని కోరారు. శనివారం పమిడిముక్కల మండలంలోని ఐనపూరు, ఫత్తేలంక, కూడేరు, ఐనంపూడి గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా ఐనపూరు గ్రామంలో 38వ డీలర్ షాపుకు డీలరు లేకపోవటంతో వారు ఇబ్బందులు గురవుతున్నారని ఇతర గ్రామాలు వెళ్లి సరుకులు తీసుకోవాల్సి వస్తుందని ప్రజలు వాపోయారు. పమిడిముక్కల సిపిఎం కార్యదర్శి వెంకట్రామయ్య అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. కూడేరు గ్రామంలో నమితాలగుంటకు రోడ్డు వేయాలని ప్రజలు కోరారు. ఫత్తేలంకలో లోన్లు ఇళ్లకు ఇప్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ పెంటోజీరావు, ఎండిఒ విద్యాధరి, వైద్యాధికారి భవిత, పశువైద్యాధికారి, బి.ప్రసాద్, కూడేరు సర్పంచ్ మనోహర్, ఐనపూరు సర్పంచ్ దూడల లక్ష్మి, ఐనంపూడి సర్పంచ్ నాగమునీంద్రరావు, ఫత్తేలంక సర్పంచ్, వల్లూరు ప్రభుకుమార్, భాషా, ఎంఇఒ కె.వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

నందివాడ : మండల పరిధిలోని చేదుర్తిపాడు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జన్మభూమి - మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గుడివాడ మార్కెట్ యార్డు ఛైర్మన్ ఆరెకపూడి రామశాస్త్రులు మాట్లాడారు. గర్భిణీలకు సీమంతాలు నిర్వహించారు. లబ్ధి దారులకు చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్ చార్జి ఎంపిడిఒ ఎం. నాగిరెడ్డి, గ్రామ సర్పంచ్ డి.దేవా కరుణమ్మ, ఎంఇఒ సుభాష్‌చంద్రబోస్, కార్యదర్శి సత్యనారాయణ గౌడ్, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు. ఒద్దులమేరకలో మండల ప్రత్యేకాధికారి శ్రీమన్నా రాయణ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. సమస్యలపై అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. తహశీల్దార్ బి. శ్రీనివాస్‌నాయక్, గ్రామ సర్పంచ్ సత్యనారాయణ, కార్యదర్శి ఎస్. సుబ్రహ్మణ్యం, గ్రామస్తులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు

ముదినేపల్లి : పోలవరం ప్రాజెక్టును అందరి జీవనాడి అని రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ డాక్టర్ కామినేని శ్రీనివాస్ అన్నారు. మండలంలోని చేవూరు, కాకరవాడ, సింగరాయపాలెం, శ్రీహరిపురం గ్రామాల్లో శనివారం జన్మభూమి- మాఊరు గ్రామసభలు జరిగాయి. కాకరవాడలో జరిగిన సభలో మంత్రి కామినేని శ్రీనివాస్ మాట్లాడారు. సింగరాయపాలెంలో జరిగిన సభలో రాష్ట్ర ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు మాట్లాడుతూ ప్రభుత్వం లోటు బడ్జెటులో ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలకు అధిక మొత్తంలో నిధులు కేటాయిస్తూ రాష్ట్రాన్ని ప్రగతిపథంలో ముందుకు పరుగెత్తిస్తున్నట్లు తెలిపారు. అందరు చంద్రబాబుకు సహకరించాలని, మళ్లీ 2019లో తిరిగి అధికారం చంద్రబాబుకు అప్పగించాలని కోరారు. జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రం కష్టాల్లో ఉన్నప్పటికీ సంక్షేమ కార్యక్రమాలు వదలమన్నారు. ఎంపిపి పి.కుమారి, జడ్పీటిసి భూపతి నాగకళ్యాణి, తహశీల్దార్ సూర్యారావు, ఎంపిడిఒ మణికుమార్, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు కె.విఠల్, మండల టిడిపి అధ్యక్షులు సిహెచ్. శోభనాద్రిచౌదరి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు హరిబాబు, మారగాని నాగేశ్వరరావు, పంతగాని దీప్తి, జయమ్మ. అధికారులు , ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

తెగుళ్ల నివారణపై అవగాహన

గుడివాడ : మినుము పైరుకు వచ్చే తెగులును రైతులు సకాలంలో గుర్తించి నివారణ చర్యలు చేపట్టి పంట నష్ట పోకుండా కాపాడుకోవాలని ఇండోఫిల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ కంపెనీ రీజనల్ సేల్స్ మేనేజర్ కె.అంజిరెడ్డి అన్నారు. శనివారం స్థానిక రైల్వేస్టేషన్ సమీపంలోని రైల్వే కమ్యూనిటీ హాల్‌లో మినుము పంటకు వచ్చే మచ్చ తెగుళ్ళ గుర్తింపు-నివారణ అనే అంశంపై రైతులకు అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన అంజిరెడ్డి పలు సూచనలు, సలహాలను రైతులకు అందించారు. ముఖ్యంగా మినుము పంటలో వివిధ దశలలో వచ్చే మచ్చ తెగుళ్ళు, కీటకాలను రైతులు సకాలంలో గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. తెగుళ్ళ నివారణకు ఇండోఫిల్ ఎం45 మందును ఎకరానికి 500 గ్రాములు చొప్పున లేదా స్ప్రింట్ 350 గ్రాముల చొప్పున వాడాలని సూచించారు. కంపెనీ మార్కెటింగ్ మేనేజర్ వి.శేషారెడ్డి, సేల్స్ ఆఫీసర్లు, రైతులు పాల్గొన్నారు.

కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి-నందివాడ : సంక్రాంతి పండుగ సందర్భంగా కోడిపందేలు, జూదం నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, నిర్వాహకులపై కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ మణికుమార్ హెచ్చరించారు. శనివారం పోలీస్‌స్టేషన్‌లో విలేకర్లతో మాట్లాడుతూ గత ఏడాది భారీ ఎత్తున కోడిపందేలు, జూదం నిర్వహించారని, ఈసారి ఆలాంటి పరిస్థితి పునరావృతం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని వివరించారు. కోడిపందేలను నివారించాలని హైకోర్టు, రాష్ట్ర ప్రభుత్వం నుంచి తమకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని తెలిపారు.

ఇళ్ల స్థలాల కోసం నిలదీత

పెదపారుపూడి : జన్మభూమి-మావూరు కార్యక్రమంలో ఇంటి స్థలాల కోసం దరఖాస్తు చేసిన ఇంత వరకు ఎవ్వరూ ఇవ్వలేదని పలువురు మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం కొర్నిపాడు, జమీదింటకుర్రు గ్రామాల్లో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఇళ్లస్థలాల కోసం ప్రజలు అధికారులను నిలదీశారు. ఎఎన్ఎంలు సకాలంలో టీకాలు, గర్భిణీలకు వైద్యం అందించడం లేదని అధికారుల ముందు విషయం తెలిపారు. సర్పంచ్ జాస్తి రామ చంద్రరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపిపి కాజా విజయ లక్ష్మీ, జడ్‌పిటిసి మూల్పూరి హరీష, ఎంపిడిఒ బి.శ్రీనివాసరావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ రోహిత్‌కుమార్, పిఆర్ ఎఇ ఆర్.రాఘవరావు, హౌసింగ్ఎఇ బుజ్జిబాబు, ఎంఇఒ నిమ్మగడ్డ సింహాద్రి, అధికారులు పాల్గొన్నారు.

ఆత్మ గౌరవ దీక్షలు

పెదపారుపూడి :మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం ఆత్మగౌరవ దీక్షల్లో భాగంగా ప్రజలందరూ చెంబును అలంకరించి ఊరేగించి ర్యాలి నిర్వహించారు. జమీదింటకుర్రు గ్రామంలో సర్పంచ్ చిలకా శ్రీదేవి, వైస్ ఎంపిపి పాగోలు నాగలక్ష్మీ అధ్యక్షతన ఆత్మగౌరవ దీక్షను నిర్వహించారు. విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నరసింహారావు పాల్గొన్నారు.

శ్రీత్యాగరాజస్వామి ఆరాధనోత్సవం

గుడివాడ : శ్రీ త్యాగబ్రహ్మవైభవ ప్రకాశ సభ, ఉపద్రష్ట ఫౌండేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక చోడవరపు వీధిలోని ఉపద్రష్టవారి సత్రంలో సంగీత జగద్గురువు శ్రీ త్యాగరాజస్వామి వారి 171వ ఆరాధనోత్సవం ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం శ్రీత్యాగరాజస్వామి వారి చిత్రపటముతో, ఉత్సవ సంప్రదాయ కీర్తనలు గానము చేయుచూ 'ఉంఛవృత్తి'తో ఆరాధనోత్సవం ప్రారంభమయ్యింది. తదుపరి పూజా కార్యక్రమాల అనంతరం సద్గురువు త్యాగరాజుస్వామి సంగీతారాధనతో క్షేత్ర పర్యటన' అనే అంశంపై డాక్టర్ వై.రమాప్రభ ప్రసంగించారు. తదనంతరం సప్తగిరి సంగీత విద్వన్మణి మల్లాది సూరిబాబు, డి.వి మోహనకృష్ణ, పాలపర్తి నాగేశ్వరావు, గురజ ద్రోణేంద్ర ఫణికుమార్(వేణువు), ఇలపావులూరి పినాకపాణి(మృదంగం) తదితరుల చేత 'శ్రీ త్యాగరాజు ఘన రాగ పంచరత్నకృతుల' బృందగానం, కళాకారులు గజ్జల సతీష్‌బాబు, పోపూరి శ్యాంసుందర్, వి.రఘునాథ్ తదితరులు పాల్గొని శ్రీత్యాగరాజస్వామి వారి రచనలను గానం చేశారు. ప్రముఖులు ఘనంగా సత్కరించారు.

పిన్నమనేని బాబ్జీకి సన్మానం

గుడివాడ : బహిరంగ మల,మూత్ర రహిత గ్రామంగా శేరీదింటకుర్రు ప్రకటించడానికి సహకరించి, మరుగుదొడ్ల నిర్మాణానికి వితరణ అందించిన గుడివాడ అర్బన్ బ్యాంకు ఛైర్మన్ పిన్నమనేని పూర్ణవీరయ్య(బాబ్జీ) అభినందనీయులని జన్మభూమి కార్యక్రమ నియోజకవర్గ నోడల్ అధికారి ఉషాకుమారి అన్నారు. శనివారం గుడివాడ మండలం శేరీదింటకుర్రు గ్రామంలో ఆత్మగౌరవ దీక్షలో భాగంగా బాబ్జీని సత్కరించారు. ఈ సందర్భంగా ఉషాకుమారి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 19వ తేదీ నుండి 2018 జనవరి 8వ తేదీ వరకు స్వచ్ఛ కృష్ణాజిల్లా 21 రోజుల ఆత్మగౌరవ దీక్ష చేపట్టడం జరిగిందన్నారు. గ్రామంలో అసంపూర్తిగా మిగిలి ఉన్న మరుగుదొడ్ల నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు బాబ్జీ రూ.1.50లక్షల ఆర్థిక సహాయాన్ని అందించారన్నారు. స్వచ్ఛఆంధ్ర మిషన్‌కు సహకరించడం అభినందనీయమన్నారు. ఎంపిపి బోయిన కనకదుర్గ, తహశీల్దార్ అబ్దుల్ రహ్మాన్ మస్తానా, ఎంపిడిఒ కె.జ్యోతి, పొట్లూరి శ్రీవెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


అలరించిన శ్రీకృష్ణ తులాభారం

గుడివాడ : కాలం మారుతుంది... నూతన ఒరవడులను సృష్టించుకుంటూ టెక్నాలజీ పెరుగుతున్న నేటి కాలంలో పౌరాణిక, సాంఘిక, జానపద నాటకాలకు ప్రజాదరణ ఏమాత్రం తగ్గటం లేదని నిరూపించింది శ్రీకృష్ణతులాభారం నాటకం. శుక్రవారం రాత్రి స్థానిక కొలుసు సుబ్బారావు కళ్యాణమండపంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో శ్రీ రాజరాజేశ్వరి నాట్యమండలి, బిళ్లపాడుచే ప్రదర్శించబడిన శ్రీకృష్ణతులాభారం పౌరాణిక నాటకం ఆహూతులను అలరించింది. శ్రీకృష్ణుడు పాత్రధారి ఎ.వి. ఆదినారాయణ యాదవ్, సత్యభామ పాత్రధారిణి బెల్లపు నాగలక్ష్మిలు తమ నటనా తీరుతో అందరి చేత శభాభాష్ అనిపించుకున్నారు. టివిలు, అంతర్జాలాలు పెరిగిన నేటి రోజులలో ఒక పౌరాణిక నాటకాన్ని ఇంత విశేష ఆదరణ లభించిందంటే పాత్రధారుల ఆహార్యం ఏపాటిదో అవగతం చేసుకోవచ్చు. తొలుత భాగవతుల కోదండపాణి-ఉమామహేశ్వరిలు జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గుడివాడ పట్టణ కళాకారుల సమాఖ్య గౌరవాధ్యక్షులు, కౌన్సిలర్ నెరుసు చింతయ్య సభాధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా గుడివాడ మున్సిపల్ ఛైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు హాజరయ్యారు. విశిష్ఠ అతిథులు యార్లగడ్డ వెంకటేశ్వరప్రసాద్, నెరుసు శేషగిరిరావు, ఏడుకొండలు పాల్గొన్నారు.

జన్మభూమి కార్యక్రమం హాస్యాస్పదం : కైలే

ప్రజాశక్తి- పామర్రు

సమస్యల పరిష్కారమంటూ ఏమి లేకపోయిన ప్రజా సమస్యల పరిష్కారాలకే జన్మభూమి-మావూరు కార్యక్రమం అనడం హాస్యాస్పదంగా ఉందని వైసిపి పామర్రు నియోజకవర్గ సమన్వయ కర్తల కైలే అనిల్‌కుమార్ అన్నారు. శనివారం స్థానిక కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతుంటే జన్మభూమి కార్యక్రమం అంటూ వారిని రప్పించుకుంటున్నారే గాని పరిష్కరించటం లేదన్నారు. కేవలం దరఖాస్తులు స్వీకరించడానికి మాత్రమే మరోసారి జన్మభూమి కార్యక్రమం పరిమిత మైందన్నారు. గతంలో రేషన్ షాపుల ద్వారా 13 నిత్యావసర సరుకులు ఇచ్చేవారని ప్రస్తుతం బియ్యం, పంచదారలకే వాటిని పరిమితం చేశారన్నారు. పెన్షన్లు, ఇళ్ళ స్థలాలు ఇస్తారని ప్రజలు ఆశతో వస్తుండగా నిరాశతో వెనుతిరగడం తప్పడం లేదన్నారు. మినుముల కొనుగోలు కేంద్రాలని మురిపించారే గాని కొన్నది లేదన్నారు. వీటన్నింటినీ ఏమి చేయాలో దిక్కుతోచని స్థితిలో రైతులు కొట్టుమిట్టాడుతున్నారన్నారు. ఎస్‌సి, బిసి, రుణాలు ఇవ్వటంలో తీవ్ర జాప్యం జరుగుతుందన్నారు. అంతర్గత రహదారులు అధ్వాన్నస్థితికి చేరాయన్నారు. ఎస్‌సి సబ్‌ప్లాన్ నిధులు మొత్తం దళితవాడల్లోనే ఖర్చు చేస్తున్నారా వివరాలివ్వాలన్నారు. జగన్మోహనరెడ్డి ప్రజల నుంచి ఎదురైన సమస్యలను పార్టీ మ్యానిఫెస్టోలో, పల్లె సీమల్లో ఎదురైన సమస్యలను నియోజకవర్గ మ్యానిఫెస్టోలో ఎట్టి తమ ప్రభుత్వం రాగానే పరిష్కరిస్తామన్నారు.


మాట్లాడుతున్న కైలే అనిల్‌కుమార్

సమస్యలపై సభల్లో నిలదీత


తిరువూరులో సమస్యలపై అధికారులను, ప్రజాప్రతినిధులను నిలదీస్తున్న మహిళలు


నూజివీడులో నాయకులను నిలదీస్తున్న సిపిఎం నాయకులు


మైలవరంలో గర్భిణీలకు సీమంతాలు నిర్వహిస్తున్న నాయకులు, అధికారులు

తిరువూరు : ఎన్నోసార్లు అర్జీలు పెట్టుకున్నా తమకు ఇళ్లస్థలాలు, పెన్షన్లు, కాలనీ ఇళ్లు మంజూరు కావడంలేదని పలువురు మహిళలు, తమ ప్రాంతాలకు తాగునీరు సరిగా సరఫరా కావడంలేదని కొందరు మహిళలు చేసిన ఆర్తనాదాల నడుమ తిరువూరు నగర పంచాయతీ పరిధిలో 9,10,11 వార్డులలో శనివారం జన్మభూమి గ్రామసభలు జరిగాయి. 10, 11 వార్డులకు కలిపి చింతల కాలనీలో నోడల్ అధికారి బి.వెంకటేశ్వరావు అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా శాఖల వారీగా ఆయా అధికారులు మాట్లాడుతు న్నప్పుడు సంబంధిత సమస్యలపై ప్రజలు అధికారులను నిలదీశారు. సిసిరోడ్లు వేశారు గానీ కాలువలు లేకపోవడంతో మురుగునీరు నిల్వవుండి దుర్వాసన వెదజల్లుతుందని సుందరయ్యకాలనీకి చెందిన డి.శివరామకృష్ణ పేర్కొన్నారు. ఎన్ఎస్‌పి కట్ట మీద విద్యుత్ స్థంభాలు వేశారు గానీ వీధిలైట్లు వేయక పోవడంతో రాత్రివేళల్లో కాలనీకి రావాలంటే ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారని చెప్పారు. త్వరలో వీధిలైట్లు వేస్తామని, లెవన్ కెవిని ఎస్ఎస్టీ నిధుల నుండి పక్కకు మార్చుతామని చైర్‌పర్సన్ మరకాల కృష్ణకుమారి హామీయి చ్చారు. 2014కు ముందు నిర్మించుకున్న కాలనీ ఇళ్లకు బిల్లులు రావడంలేదని, మా ఇళ్లన్నీ అసంపూర్తి గానే మిగిలి పోయాయని చింతలకాలనీ, మధిరరోడ్డు ప్రాంతానికి చెందిన దళిత మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్తే వైద్యం చేయడంలేదని, కాన్పులు కూడా చేయడంలేదని పలువురు మహిళలు ఆవేదన వ్యక్తంచేశారు. ఎస్సీ, ఎస్టీలకు 75 యూనిట్లలోపు కాల్చుకుంటే బిల్లులు చెల్లించాల్సిన అవస రంలేదనే విషయం చాలామందికి తెలియదని సిపిఎం నాయకులు మర్సకట్ల ప్రభాకరరావు అన్నారు. కులధృవీకరణ పత్రం ఇస్తే తప్పకుండా వారికి ఉచిత కరెంట్ బిల్లులు సదుపాయం వర్తిస్తుందని ఎఈ సమాధానం చెప్పారు. పెన్షన్ మంజూరు కావడంలేదని, అర్హత ఉన్నా ఇవ్వడం లేదని వృద్ధులు, వితంతువులు మొరపెట్టుకున్నారు. ప్రజలు సమస్యలతో బాధపడుతుంటే ఎందుకు పరిష్కరించడం లేదని ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి అధికారులను ప్రశ్నించారు. టిడిపికి చెందిన గద్దె వెంకటరమణ తదితరులు కూడా సమస్యలపై అధికారులను నిలదీశారు. 9వ వార్డులో జరిగిన సభలో కూడా ఇవే సమస్యలు ఉత్పన్నమయ్యాయి. సిపిఎం నగర కార్యదర్శి ఎస్వీ.భద్రం పాల్గొని 2011లో పేదలకు ఇళ్ల పట్టాలిచ్చారని నేటివరకు స్థలాలను లేఅవుట్ చేయలేదని పేర్కొన్నారు. ఆయనతోపాటు బాధిత మహిళలు కూడా ఆవేదన వ్యక్తంచేసి సంక్రాంతి పండుగ తర్వాత తాము గుడిసెలు వేసుకుంటామన్నారు. ఈ సభలలో వైస్‌చైర్మన్ ఎస్వీ.నరసింహారావు, కౌన్సిలర్లు చిట్టిపో తుల లక్ష్మీ నారాయణ, చిలవరపు హేమలత, బల్లిపర రమేష్, ఏరువ ప్రకాశరెడ్డి, యంద్రాతి మాధవి, నాళ్లా లక్ష్మీ, షేక్ హుస్సేన్, రామవరపు లక్ష్మణరావు కమీషనర్ జి.రఘుకుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సురే ష్, ఎఈ వెంకటేశ్వరరావు, ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కందిమళ్ల శేషగిరిరావు, సిడిపిఒ తది తరులు పాల్గొన్నారు.

సిపిఎం చొరవతో స్పందించిన అధికారులు

నూజివీడు : జన్మభూమి సాక్షిగా సిపిఎం నాయకుల చొరవతో సమస్యల పరిష్కారానికి ఉన్నతాధి కారులు స్పందించారు. శనివారం 14వ వార్డు ఎన్టీఆర్ కాలనీలో జరిగిన జన్మభూమి మా ఊరు కార్యక్రమం ప్రారంభించగానే సిపిఎం పట్టణ కార్యదర్శి జి.రాజు మైక్‌తో లేచారు. టిడిపి నాయకులు అభివృద్ధి కార్యక్రమాలు వివరించబోతున్న సమయంలో రాజు మాట్లాడుతూ ఎన్టీఆర్ కాలనీలో ఎన్నో ఏళ్లుగా సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయన్నారు. ముఖ్యంగా నూతన గృహాలకు పట్టాలు అపరిష్కృతంగా ఉన్నాయని అలాగే నూతన రేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలకు అర్జీలు దాఖలు చేసినా అధికారులు పట్టించు కోవడం లేదన్నారు. ఎన్టీఆర్ కాలనీ చివరి భాగం వర్షాకాలంలో ముంపుకు గురవుతుందని ప్రత్యేక డ్రైన్‌ను ఏర్పాటు చేసి ముంపును రోడ్డుకు మళ్లించాలని అధికారులను కోరారు. అప్పటికే సభలో ఉన్న ఆర్‌డిఒ సిహెచ్.రంగయ్య కలగజేసుకుని సిపిఎం నాయకులు సూచించిన ప్రతి సమస్యను పరిష్కరిస్తామని, వెంటనే 25 మందికి ఇళ్ల పట్టాలు మంజూరు చేస్తామని వెల్లడించారు. అలాగే నూతన గృహాల మంజూరు, నూతన పింఛన్లు అర్హులైన వారికి అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రత్యేక డ్రైనేజీని నిర్మించి ముంపును నివారించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.

సామూహిక సీమంతాలు

మైలవరం : మండలంలోని పొందుగల గ్రామంలో శనివారం గ్రామసభ జరిగింది. ఈసందర్భంగా టిడిపి నాయకులు బొడ్డనపాటి సుధాకర్ దంపతులు గర్భిణీలకు చీరెలు, పసుపు, కుంకుమలతో కూడిన సారె అందించి సామూహిక సీమంతాలు జరిపించారు. స్వీట్లు, పండ్లు అందచేశారు. మరో టిడిపి నాయకుడు ఉప్పు రాజగోపాల్ అంగన్వాడీ వందమంది పిల్లల కు రూ.10 వేల విలువగల స్టీలు ప్లేట్లు, గ్లాసులు అందచేశారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ కె.వి.శివ య్య, ఎంపిపి బాణోతు లక్ష్మీ, జడ్పీటీసి దొండపాటి రాము, టిడిపి మండల అధ్యక్షులు తాతా పోతురాజు, సుబ్బారావు, మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ ఉదయ్‌శంకర్, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

విస్సన్నపేట: మండలంలోని నర్సాపురంలో నిర్వహించిన సభలో అధికారులు ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. గృహాల మంజూరు, వృద్ధాప్య పెన్షన్లు, నివేశనా స్థలాలకు సంబంధించి ప్రజలు అందించిన అర్జీలను అధికారులు పరిశీలించారు. తహశీల్దారు డి.రాజ్యలక్ష్మీ, వివిధ శాఖాధికారులు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్‌లో ప్రవేశానికి శిక్షణ

నూజివీడు: పాలిటెక్నిక్ రెండవ సంవత్సరం కోర్సులో నేరుగా ప్రవేశానికి నూజివీడు ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో ఆసక్తి గల విద్యార్థులకు నెల రోజుల పాటు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు ఐటిఐ ప్రధాన అధికారి జిఆర్.కోటేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐటిఐ రెండేళ్ల కోర్సు పూర్తి చేసి ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఉపాధి కల్పన, శిక్షణా శాఖ, రాష్ట్ర సాంకేతిక శిక్షణా శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ నెల 9వ తేదీ నుండి ఫిబ్రవరి 8వ తేదీ వరకు స్థానిక ఐటిఐ కళాశాలలో గణితం, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులలో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు, నకళ్ల కాపీలతో ఈ నెల 8వ తేదీన హాజరు కావాలని కోరారు.

న్యాయ విజ్ఞాన సదస్సు

నూజివీడు: మండలంలోని సిద్దార్థనగర్ ఎంపియుపి స్కూలులో మండల న్యాయ సేవల అధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బి.పద్మ విద్యార్థుల హక్కులపై మాట్లాడారు. ప్రముఖ న్యాయవాది, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కెవికె.విక్రమ్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేంద్రరావు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

పిఎంఎంవివైను సద్వినియోగించుకోండి

మైలవరం : ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన పథకాన్ని సద్వినియో గించుకోవాలని మండలంలోని చంద్రాల గ్రామ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 1.1.2017 నుండి అర్హులైన గర్భిణీలు (మొదటి కాన్పు) గర్భిణీగా నమోదు చేసుకున్నందుకు ఈపథకం కింద రూ.వెయ్యి, ప్రభుత్వా సుపత్రిలో పరీక్ష చేయించుకున్నందుకు రూ.రెండు వేలు, ప్రభుత్వాసుపత్రిలో కాన్పు చేయించుకున్నందుకు జననీ సురక్ష యోజన పథకం ద్వారా రూ.వెయ్యి, జనన నమోదుచేసి మొదటి విడత టీకాలు వేయిం చుకున్నందుకు రూ.రెండు వేలు చొప్పున ప్రతి తల్లికి మొత్తం రూ.6 వేలు నగదు లబ్ధిచేకూరుతుందని వైద్యాధికారి తెలిపారు. ఆన్‌లైన్ వెబ్‌సైట్‌ను త్వరలో ప్రభుత్వం లాంచ్ చేస్తున్నట్లు వెల్లడించారు. అలానే మొదటి విడత ఈనెల 28న, రెండవ విడత మార్చి 11వ తేదీన పల్స్‌పోలియో కార్యక్రమం జరుగుతుం దన్నారు. తల్లిదం డ్రులు 0 నుండి 5 సంవత్సరాలు కలిగిన పిల్లలకు తప్ప కుండా పల్స్‌పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ, ఆశా కార్య కర్తలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

బసవేశ్వరరావుకు విశిష్ట నాయకత్వ అవార్డు

నూజివీడు : స్థానిక కృష్ణ విశ్వ విద్యాలయం డాక్టర్ ఎంఆర్ఎఆర్ పిజి కేంద్రం నూజివీడు ప్రత్యేకాధికారి, రసాయన శాస్త్ర ఆచార్య ఎంవి.బసవేశ్వరరావుకు వీనస్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ చెన్నై విశిష్ట నాయకత్వ అవార్డును ప్రదానం చేసినట్లు శనివారం ఎస్ఓ ఒక ప్రకటనలో తెలి పారు. రసాయన శాస్త్ర సాంకేతిక రంగంలో విశిష్ట సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు లభించినట్లు ఆయన తెలిపారు. బసవేశ్వరరావును ఉపాధ్యాయులు, ఉపాధ్యా యేతర సిబ్బం ది, పరిశోధనా విద్యార్థులు విద్యార్థులు, నూజివీడు పట్టణ ప్రముఖులు బసవేశ్వరరావును ఘనంగా సన్మానించారు.


బసవేశ్వరరావును సన్మానిస్తున్న ప్రముఖులు

సారా నిర్మూలనపై సదస్సు

విస్సన్నపేట : మండలంలోని వేమిరెడ్డిపల్లి శివారు కలగర గ్రామంలో నాటు సారాపై అవగాహనా సదస్సును ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. హెచ్‌డబ్ల్యు పాఠశాల నుండి విద్యార్థులతో గ్రామంలోని అన్ని వీధులలో ర్యాలీ నిర్వహించారు. నాటు సారా అమ్మినా, అమ్మకాలను ప్రోత్సహించినా ప్రభుత్వపరమైన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సిఐ సత్యనారాయణ తెలిపారు.

యూత్ కాంగ్రెస్ సభ్యత్వ నమోదు

మైలవరం : జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎ.మురళీకృష్ణ ఆదేశాల మేరకు మైలవరం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు దూరు రవికిరణ్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ పార్టీ సభ్యత్వాల నమోదు కార్యక్రమం ప్రారంభించారు. జనవరి 6 నుండి ఫిబ్రవరి 28వ తేదీవరకు సభ్యత్వ నమోదు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు ఉమామహేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొర్రా రాంబాబు, జిల్లా కార్యదర్శి శీలం రామకృష్ణ, నాయకులు రవికుమార్, గాలంకి కిషోర్, కరెడ్ల సీత య్య, పట్టణ అధ్యక్షులు సాంబశివరావు, మండల అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు, నాని, సతీష్, రాము తదితరులు పాల్గొన్నారు.

ఆత్మగౌరవ ర్యాలీ

ముసునూరు: మండలంలోని వేల్పుచర్ల గ్రామంలో శనివారం సర్పంచ్ మేరుగు తేరేజమ్మ ఆధ్వర్యంలో 'చెంబు చచ్చింది –ఆత్మగౌరవం బతికింది అంటూ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో స్థానిక జిల్లా పరిషత్ వున్నత పాఠశాల ప్రాధ్యానోపాధ్యాయులు నాగేంద్రరావు, పంచాయతీ కార్యదర్శి జె.యోహాన్, విఆర్ఓ దేవ సహాయం విఆర్‌ఏ గ్రామ పెద్దలు సమక్షంలో బహిరంగ మలవిసర్జన విడనాడాలి..మరుగుదొడ్లు ఉపయోగించుకోవాలని నినాదాలు చేశారు.

సిపిఎస్ విధానానికి వ్యతిరేకంగా 9న ధర్నా

రెడ్డిగూడెం : నూతన పెన్షన్ విధానం అనేది ఉద్యోగులకు ఉరిగా, పెట్టుబడి దారులకు సిరిగా మారిందని ఎస్‌టియు మండల నాయకులు పేర్కొన్నారు. ఈ నెల 9వ తేదీన తాలూకా కేంద్రాల్లో సిసియస్ విధానానికి వ్యతిరేకంగా జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం ఉపాధ్యాయులకు కరపత్రాలను పంపిణీ చేశారు. సిసియస్ విధానం రద్దు అయ్యే వరకు పోరాటం కొనసాగిస్తామని వారు పేర్కొన్నారు. జి.అనుగ్రహ ప్రసాద్, బి.శ్రీనివాసరావు, ఎస్‌కె.అబీబుల్లా, బి.అనిల్ కుమార్, కె.ఏడుకొండలు, ఎ.శిరీష, ఎం.ఝాన్సీ రాణి, సునీత, లక్ష్మీ, రజని, అరుణ కుమారి, సత్యవేణి పాల్గొన్నారు.


కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

చంద్రన్న కానుకలు

రెడ్డిగూడెం : సంక్రాంతి పండుగ నేపథ్యంలో మండలంలోని రాఘవపురంలో చంద్రన్న కానుకను రెడ్డిగూడెం సర్పంచ్ ఉయ్యూరు అంజిరెడ్డి శనివారం పంపిణీ చేశారు. మండల టిడిపి అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి, జిల్లా తెలుగు యువత నాయకులు పైడిమళ్ల కిరణ్ కుమార్ రెడ్డి, టిడిపి నాయకులు ఉయ్యూరు సుబ్బారెడ్డి పాల్గొన్నారు.


సరుకులు అందస్తున్న అంజిరెడ్డి, ముప్పిడి తదితరులు

ఆత్మగౌరవ దీక్ష ర్యాలీ

ప్రజాశక్తి–జి.కొండూరు

మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని జి.కొండూరు గ్రామ సర్పంచ్ పజ్జూరు అంజన పేర్కొన్నారు. ఆత్మ గౌరవ దీక్ష స్వచ్ఛ కృష్ణా 21 రోజుల కార్యక్రమంలో భాగంగా 19వ రోజు మండల కేంద్రంలో 'చంబు చచ్చింది, ఆత్మగౌరవం బతికింది' అనే వినూత్న కార్యక్రమంపై శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ లో ప్రజాప్రతినిధులు, అధికారులు, అంగన్వాడీ కార్యకర్తలు, పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు, పంచాయ తీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యూటిఎఫ్ మండల కార్యదర్శి వేములకొండ రాంబాబు, చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి ఎన్.కుసుమ తదితరులు పాల్గొన్నారు. అలాగే వెల్లటూరులో పంచాయతీ కార్యదర్శి బసవ లింగేశ్వరరావు పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులతో కలిసి శనివారం 'చంబు చచ్చింది, ఆత్మగౌరవం బతికింది' ర్యాలీ నిర్వహించారు. చంబుకు పాడిగట్టి తప్పెట్లతో చంబుకు ఖననం చేశారు.

చదువుతో నిమిత్తం లేకుండా ఆటో కార్మికులకు లైసెన్స్‌లు, బ్యాడ్జీలు ఇవ్వాలని శనివారం పెడన పట్టణంలోని మహాత్మాగాంధీ షాపింగ్ కాంప్లెక్స్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ఆటో కార్మికులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు డివిజన్ నాయకులు సజ్జా మూర్తిరాజు మాట్లాడుతూ ప్రభుత్వం ఆటో కార్మికులపై కఠినమైన జిఒలను తెస్తుందని మండిపడ్డారు.

అధికలోడుతో వెళ్తే చర్యలు

మచిలీపట్నం : అధిక లోడుతో వెళ్లే వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని విజయవాడ రవాణా శాఖాధికారి ఎం.హరినాథరెడ్డి హెచ్చరించారు. స్థానిక రేవతి సెంటర్‌లో అధిక లోడుతో వెళ్తున్న కె.కె.ఆర్.గౌతమ్ స్కూల్‌కు చెందిన స్కూల్ బస్సును తనిఖీ చేశారు. విద్యార్థులతో అధిక లోడుతో వెళ్తున్న వాహనాన్ని తనిఖీ చేసి కేసు నమోదుచేశారు. జిల్లాలో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని, పరిమితికి మించి లోడుతో వెళ్లే వాహనాలపై చర్యలు తీసుకుంటామన్నారు. ఇన్‌స్పెక్టర్ జగదీష్‌బాబు, కానిస్టేబుల్ ఎండి.వహీదుల్లా ఉన్నారు.

ముగిసిన బ్యూటీపార్లర్ శిక్షణ

మచిలీపట్నం : స్థానిక పట్టాభి గ్రామీణాభివృద్ధి సంస్థలో బ్యూటీపార్లర్ మేనేజ్‌మెంట్ కోర్సు శిక్షణ ముగింపు కార్యక్రమం శనివారం జరిగింది. శ్రీవాణి మాసపత్రిక ఎడిటర్ కొమరగిరి జయప్రద, జైహింద్ స్కూల్ రిటైర్డ్ టీచర్ సిహెచ్.ప్రమీల శిక్షణ పూర్తిచేసుకున్న వారికి సర్టిఫికెట్లు అందజేశారు. సంస్థ డైరెక్టర్ డి.శ్రీనివాసాచార్యులు, ఫ్యాకల్టీలు ఎ.రాజేంద్ర, ఏసురత్నం, కె.లక్ష్మీపుణ్యవతి, సిబ్బంది వి.కిషోర్‌వర్మ, పి.బి.జి.ప్రసాదరావు, కె.రమేష్ ఉన్నారు.

బాధితులకు బుద్ధప్రసాద్ సాయం

అవనిగడ్డ: శుక్రవారం రాత్రి అవనిగడ్డ కోడూరు రోడ్డులో విద్యుత్‌షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు కాలిపోయి నిరాశ్రయులుగా మారిన మాదివాడ శ్రీనివాసరావు కుటుంబాన్ని ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ పరామర్శించి రూ.5400ల ఆర్థికసాయం అందజేశారు. శనివారం కోడూరు మండలంలో జరిగే జన్మ భూమి కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళుతూ ఆ కుటుంబం వద్దకు వెళ్ళి వారిని పరామర్శించి ఈసాయాన్ని అందజేశారు. ఆప్కాబ్‌చైర్మన్ పిన్నమనేని వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

సీతారామరాజుకు సన్మానం

అవనిగడ్డ: ఇటీవల ఉద్యోగ విరమణచేసిన ఘంటసాల మండల ఇఒపిఆర్‌డి దాసి సీతారామరాజును ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శనివారం అవనిగడ్డ మాలమహానాడు కార్యాలయం వద్ద ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ సేవాకార్యక్రమాలు చేయటంతోపాటు మానవతావాదిగా అంబేద్కర్ ఆశయాలను కొనసాగించటంలో ముందుబాగాన ఉండేవారని, అబేద్కర్ ఆశయాలను జీవితంలో కూడా ఆచరించే వ్యక్తిగా సీతారామరాజు ముందుభాగాన నిలబడతారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు పంతగాని రమేష్, భారత్ రిపబ్లికన్‌పార్టీ నాయకులు చిరివేళ్ళ రాఘవరావు, సిపిఎం దివి ప్రాంతీయ కార్యదర్శి శీలం నారాయణరావు, సిపిఐ నాయకులు నారేపాలెం శంకరరావు, మాజీ ఎంపిపి దిడ్ల ప్రసాద్, మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు దోవా గోవర్ధన్, న్యాయవాది పులి శ్రీనివాసరావు, కైలా మోషే బొంతు నరేష్, దోవా లక్ష్మణ్, వెన్న ప్రశాంత్, ఆనంద్, చంటి తదితరులు పాల్గొన్నారు.

13,14 తేదీల్లో పడవల పోటీలు

అవనిగడ్డ: సంక్రాంతి పండుగ సందర్భంగా ఈ నెల 13,14తేదీల్లో నాగాయలంక శ్రీరామపాదక్షేత్రం పుష్కరఘాట్ వద్ద నిర్వహించే దివిసీమ సాంప్రదాయ పడవల పోటీల్లో పాల్గొనవల్సిందిగా కోరుతూ నిర్వాహక కమిటీ సభ్యులు, మత్స్యకార నేతలు కరపత్రాల ప్రచారం నిర్వహించారు. శనివారం నాగాయలంక, కోడూరు మండలాల్లోని తీరప్రాంత మత్స్యకార గ్రామాల్లో పర్యటిస్తూ కరపత్రాలు అందజేశారు. మత్స్యకార నేతలు తిరుమలశెట్టి మస్తానరావు, మత్స్య సహకార సంఘం జిల్లా డైరెక్టర్ లకనం నాగాంజనేయులు, నాగిడి తాతయ్య, లంకె శ్రీనివాసప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత హోమియో వైద్యశిబిరం

మచిలీపట్నం :ప్రభుత్వ లేడియాంప్తిల్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో గూడూరు మండలం ఐదుగుళ్లపల్లి, పోలవరం గ్రామాల్లో ఉచిత హోమియో వైద్యశిబిరాలు శనివారం జరిగింది. ప్రముఖ హోమియోవైద్యులు డాక్టర్ ముంతా దేవేంద్రకుమార్ రోగులకు పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. సర్పంచ్ నెక్కంటి రవికుమార్, కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు లంకిశెట్టి బాలాజీ, ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రామ్ అధికారి లంకిశెట్టి హరినాథబాబు, షాహెదాబేగం, గడ్డం రాజు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆటో కార్మికులకు బ్యాడ్జీలివ్వాలని నిరసన


ప్రజాశక్తి - పెడన

చదువుతో నిమిత్తం లేకుండా ఆటో కార్మికులకు లైసెన్స్‌లు, బ్యాడ్జీలు ఇవ్వాలని శనివారం పెడన పట్టణంలోని మహాత్మాగాంధీ షాపింగ్ కాంప్లెక్స్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ఆటో కార్మికులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు డివిజన్ నాయకులు సజ్జా మూర్తిరాజు మాట్లాడుతూ ప్రభుత్వం ఆటో కార్మికులపై కఠినమైన జిఒలను తెస్తుందని, ఆ జిఒలు అమలైతే ఆటో కార్మికులు వీధిన పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ప్రభుత్వంపై మండిపడ్డారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ఆటో నడుపుకొని కుటుంబాలను పోషించుకుంటున్నారని పేర్కొన్నారు. చదువు పేరుతో ఆటో కార్మికులను ఇబ్బందులకు గురిచేసి లైసెన్స్‌లు ఇవ్వకుండా రవాణా శాఖాధికారులు పలు కారణాలతో వేధిస్తున్నారని తెలిపారు. తప్పనిసరిగా ఆటో కార్మికులకు లైసెన్స్, బ్యాడ్జీ ఉండాల్సిందేనంటూ పలు కేసులు వారిపైన బనాయిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు



పంచల నరసింహారావు, ఆటో కార్మిక యూనియన్ నాయకులు పి.రాము, బి.సుబ్రహ్మణ్యం, ఎం.నాగ, ఏసుబాబు, రామకృష్ణ, వై.శ్రీనివాస్, కె.అంకబాబు, రాజులపాటి వీరఅర్జునరావు, రమేష్, ఎండి.బషీర్, కృష్ణ, మురాల ప్రసాద్, రాజులపాటి అమలేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలి : మండవ



మాట్లాడుతున్న మండవ జానకిరామయ్య

ప్రజాశక్తి - మొవ్వ:

విద్యార్థులు ప్రణాళికబద్ధంగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని కృష్ణా మిల్క్ యూనియన్ అధ్యక్షులు మండవ జానకిరామయ్య అన్నారు. మొవ్వ క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల 37వ వార్షికోత్సవం శనివారం కన్నుల పండువగా ఘనంగా నిర్వహించారు. కళాశాల ఆవరణ అందమైన రంగవల్లులతో, పచ్చనితోరణాలతో అలంకరించి అతిథులను

కన్నుల పండువగా క్షేత్రయ కళాశాల 37వ వార్షికోత్సవం

ఆహ్వానించారు. కళాశాల ప్రిన్సిపాల్ బి.ఎస్.ఆర్.వి.ప్రసాద్ అధ్యక్షోపన్యాసంచేస్తూ కళాశాల సిబ్బంది సమిష్టి కృషితో ఇప్పటికి 11సార్లు రాష్ట్ర ఉత్తమ కళాశాలగా పేరుపొందిందని, ఈ ఏడాది 96శాతం ఉత్తీర్ణతతో ప్రథమస్థానంలో నిలిచిందన్నారు. అనంతరం కృష్ణా మిల్క్ యూనియన్ అధ్యక్షులు మండవ జానకిరామయ్య మాట్లాడుతూ గతంలో పనిచేసిన ప్రిన్సిపల్స్ అంకితభావంతో మంచి ఫలితాలు సాధించి మొవ్వ గ్రామానికి రాష్ట్రంలో మంచి పేరుతెచ్చారని, మరింత మెరుగైన ఫలితాలు సాధించేందుకు అందరూ కలసి కృషిచేయాలన్నారు. ఈ సందర్భంగా బోడే వరప్రసాద్, తాతినేని భాస్కరరావు మెరిట్ విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఉత్సాహంగా సాగాయి. ఈ కార్యక్రమంలో విశ్రాంత అధికారులు వేదాంతం గోపాలాచార్యులు, బోడే వరప్రసాద్, న్యాయవాది లంకిశెట్టి బాలాజీ, పామర్రు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణకుమారి, ఎన్.సంపూర్ణరావు, డాక్టర్ శివరామకృష్ణారావు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో పోలవరం మహాపాదయాత్ర

అవనిగడ్డ: 2019లోపు పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టనున్న పోలవరం మహాపాదయాత్రను జయప్రదం చేయాలని ఆ పార్టీ అవనిగడ్డ నియోజకవర్గ ఇన్‌చార్జి మత్తి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. శనివారం అవనిగడ్డ పార్టీ కార్యాలయం వద్ద పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈ నెల 7,8,9 తేదీల్లో తూర్పుగోదావరి జిల్లా ధవళేశ్వరం నుంచి పశ్చిమ గోదావరి జిల్లా పోలవరం వద్దకు పాదయాత్ర నిర్వహిస్తామని, అనంతరం ఈ నెల 10న పోలవరంలో సామూహిక సత్యాగ్రహం నిర్వహించనున్నట్లు తెలిపారు.

రైతులకు రోటరీ క్లబ్ సాయం

చల్లపల్లి: ముగ్గురు పేద రైతులకు చల్లపల్లి రోటరీక్లబ్‌వారు సాయం అందించారు. చెరకు రవాణా చేస్తున్న సమయంలో ఎద్దులబండి కాడి విరుగ్గా రైతు డొక్కు ప్రసన్నాంజనేయులుకు రూ.4వేలు, చెరకు రవాణా చేస్తున్న ఎద్దుల కాళ్ళు విరగటంతో రైతులు తొట్టెంపూడి శివ పాండురంగారావు, పసుపులేటి సుబ్బారావుకు రూ.5వేల చొప్పున మొత్తం ముగ్గురు రైతులకు రూ.14వేల ఆర్థికసాయాన్ని అందించారు. లక్ష్మీపురం కెసిపిలో జరిగిన ఈ కార్యక్రమంలో రోటరీప్రముఖుడు వేమూరి రత్నగిరిరావు, కార్యదర్శి గుత్తికొండ వెంకటేశ్వరరావు, జిఎం జి.బుల్లిపిచ్చియ్య, డిజిఎం ఎం.రామ్మోహనరావు, వి.రామకోటిరెడ్డి, ఫీల్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల 49వ వార్షికోత్సవం

ప్రజాశక్తి - అవనిగడ్డ:

జాతి ఖ్యాతిని ప్రభావితంచేసిన వ్యక్తులను ఆదర్శంగా తీసుకుని వారి అడుగుజాడల్లో విద్యార్థులు నడవాలని ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ సూచించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల 49వ వార్షికోత్సవం కళాశాల ప్రాంగణంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెల్‌ఫోన్లు మనుగడలోకి వచ్చిన తర్వాత ప్రపంచం అరచేతిలోకి వచ్చిందని, ఇంటర్నెట్ ద్వారా విద్యార్థులు కొత్త విషయాలను కనుగొని గురువుల దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. జాతికి మేలుచేసే వ్యక్తులుగా దేశ అభివృద్ధిలో భాగస్వాముల య్యేందుకు తమవంతు కృషి చేయాలని విజ్ఞాన సముపార్జనలో విద్యార్థులు కృషిచేయాలని చదివిన కళాశాలకు, పుట్టిన గ్రామానికి, తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తెచ్చే విధంగా అభివృద్ధి సాధించాలని విద్యార్థులకు సూచిం చారు. ఈ సందర్భంగా అత్యంత ప్రతిభ కనబర్చిన విద్యార్థులను మెమోంటోలతో సన్మానించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.నాగమునీశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కొల్లూరు వెంకటేశ్వరరావు, మాజీ సమితి అధ్యక్షులు అన్నపరెడ్డి సత్యనారాయణ, మచిలీపట్నం లేడియాంప్తిల్ ప్రధానోపాధ్యాయులు దామోదర్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఐ.పద్మరాణి, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై నోరుమెదపని అధికారులు

రైతులకు గిట్టుబాటు ధర ఏది?

అవనిగడ్డ: ప్రభుత్వం రైతులకు ఎంతో చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారుగాని అసలు రైతులు ఎన్ని ఇబ్బందులు పడుతున్నారో గమనిస్తున్నారా, రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తున్నారా అంటూ జన్మభూమి సభలో మోదుమూడి మాజీ సర్పంచ్ బచ్చు వెంకటేశ్వరరావు అధికారులను నిలదీశారు. శనివారం మండల పరిధిలోని మోదుమూడి గ్రామంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా జన్మభూమి కమిటీ సభ్యులు, టిడిపి మండల అధ్యక్షులు బచ్చు వెంకటనాధప్రసాద్ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల గురించి వివరిస్తుండగా వెంకటేశ్వరరావు ముందుకువచ్చి పట్టిసీమ నుంచి నీళ్ళుతెచ్చి రైతులను కాపాడామంటూ గొప్పలు చెప్పుకుంటున్నారు తప్ప వర్షాలు లేకపోతే పంటలు ఎక్కడ పండేవన్నారు. అదే విధంగా మినుముకుగాని, వరికిగాని గిట్టుబాటు ధర ఏదని ప్రశ్నించారు. మహిళలు కూడా తమకు డ్వాక్రా రుణాలు రద్దుచేస్తామని అధికారంలోకి వచ్చినప్పుడు మాట్లాడిన ముఖ్యమంత్రి ఇవాళ్ళ కనీసం మాకు ఇస్తామన్న రూ.10వేలు కూడా అందటం లేదని వాపోయారు. మండల ప్రత్యేక అధికారి టి.మోహనరావు, నియోజకవర్గ ప్రత్యేక అధికారి డి.ఉమా మహేశ్వరరావు, ఎంపిపి బండె నాగవెంకట కనక దుర్గ, జడ్పిటిసి కొల్లూరు వెంకటేశ్వరరావు, సర్పంచ్ తోట వెంకట నాగలక్ష్మి, ఎంపిడిఒ సునీతాశర్మ, తహశీల్దార్ బి. ఆశయ్య, ఎంపిటిసి గాజుల మురళీకృష్ణ, పాల్గొన్నారు.

మొవ్వ: క్షేత్రస్థాయిలో గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలు తెలుసుకునేందుకే జన్మభూమి-మాఊరు నిర్వహిస్తున్నట్లు పామర్రు ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన పేర్కొన్నారు. శనివారం పెదముత్తేవి, చినముత్తేవి, యద్ధనపూడి గ్రామాల్లో జన్మభూమి గ్రామసభలు జరిగాయి. పెదముత్తేవి సభలో ఎమ్మెల్యే కల్పన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలందరూ తెలుసుకుని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కట్టుబడి ఉన్నారన్నారు. అనంతరం సామూహిక సీమంతాలు జరిపి డ్వాక్రా మహిళలకు, విద్యార్థులకు ఉపకారవేతనాలు, చెక్కులు అందించారు. మండల ప్రత్యేక అధికారి ఎం.శ్రీ నివాసరావు, తహశీల్దార్ రామ్‌నాయక్, ఎంపిడిఒ వి.ఆన ందరావు, ఎంపిపి కిలారపు మంగమ్మ, వైస్ ఎంపిపి నన్నప నేని వీరేంద్ర, సర్పంచ్ కాకర్ల మహాలక్ష్మి, కెడిసిసి డైరెక్టర్ కాకర్ల శివకుమార్, ఎంపిటిసి మురారి వెంకటేశ్వరమ్మ, జన్మభూమి కమిటీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

చల్లపల్లి: ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను పేదలకు అందించటమే లక్ష్యంగా యంత్రాంగం పనిచేస్తుందని, ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించే ఉద్దేశ్యంతో జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల ప్రత్యేక అధికారి పి.సురేష్ పేర్కొన్నారు. మంగళాపురం గ్రామంలో శనివారం జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల సమీక్ష నిర్వహించారు. చంద్రన్న సంక్రాంతి సరుకులను కార్డుదారులకు పంపిణీ చేశారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గర్భిణీలకు సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యార్లగడ్డ లంకబాబు, సర్పంచ్ నీలా గౌతమి, ఎంపిటిసి నిడమానూరి దిలీప్‌కుమార్, ఎంపిడిఒ పి.వెంకటేశ్వరరావు, తహశీల్దార్ బి.బిక్షారావు, గ్రామ

మినుముకు మద్ధతు ధరపై రైతుల ఆందోళన

జన్మభూమిలో ఎమ్మెల్యే ప్రసంగం ముగుస్తుండగా రైతులు, మహిళలు ఒక్కసారిగా లేచి మినుముకు గిట్టుబాటు ధర లేక అప్పులపాలయ్యామంటూ నిరసన తెలిపారు. కౌలు రైతులు మట్టా నాంచారయ్య, మురారి వెంకటేశ్వరరావు, వెంకట రామరాజు, మట్టా పద్మా, ఎం.కోటేశ్వరమ్మ గత ఏడాది పండించిన మినుమకు ధర లేక ఇంటిలో పెట్టుకుని అప్పులతో సతమతమవుతున్నామన్నారు. పట్టిసీమ నీరిచ్చాం, మరేదో ఇచ్చామని ప్రచారాలు చేస్తున్నారు తప్ప కౌలుదారులకు, రైతులకు జరుగుతున్న నష్టాన్ని ఎవరూ పట్టించుకోవడం లేదని, అప్పులతో ఆత్మహత్యలే శరణ్యంగా కనిపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రత్యేకాధికారి బి.శ్రీనివాస్, గృహనిర్మాణశాఖ డిఇ భానూజీరావు, కార్యదర్శి రమేష్‌బాబు, వీఆర్వో నీలయ్యతోపాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నాగాయలంక:మండల పరిధిలోని సంగమేశ్వరం, నాలి, కమ్మనమోలు గ్రామ పంచాయతీల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి సజ్జా గోపాలకృష్ణ మాట్లాడుతూ పేదవారికోసం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు అనేక సంక్షేమ కార్యక్రమాలు ఏర్పాటుచేసి పూర్తిస్థాయిలో ప్రజలకు అందేలా చర్యలు చేపడుతున్నారన్నారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారి ఉమామహేశ్వరరావు, మండల ప్రత్యేక అధికారి ఆర్.విజయకుమార్, సంగమేశ్వరం సర్పంచ్ కోలా పద్మావతి, కమ్మనమోలు సర్పంచ్ కొక్కిలిగడ్డ వెంకటాద్రి, నాలి సర్పంచ్ వెంకటకృష్ణ, ఎంపిటిసిలు, అధికారులు పాల్గొన్నారు.

దళితుల శ్మశానవాటిక ఆక్రమణలకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో అంబారుపేట గ్రామ దళితులు జన్మభూమిలో అధికారులను నిలదీశారు.

ప్రజాశక్తి
నందిగామ
ఆదివారం 7 జనవరి 2018

ఆక్రమణల చెరలో దళితుల శ్మశాన వాటిక

ప్రజాశక్తి - నందిగామ

దళితుల శ్మశానవాటిక ఆక్రమణలకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో అంబారుపేట గ్రామ దళితులు జన్మభూమిలో అధికారులను నిలదీశారు. మండలంలోని అంబారుపేటలో శనివారం జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య, స్పెషల్ ఆఫీసర్ రామారావుతో పాటు పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అంబారుపేటలో దళితుల శ్మశానభూమి ఆక్రమణకు గురైందని తెలిపారు. అనంతరం నందిగామ ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య, స్పెషల్ ఆఫీసర్ రామారావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు సయ్యద్ ఖాసిమ్, సిపిఎం నందిగామ మండల కార్యదర్శి కటారపు గోపాల్ మాట్లాడారు. అంబారుపేటలో దళితుల స్మశాన భూమి ఆక్రమణకు గురైందని, అదే విధంగా గ్రామంలో జాతీయ రహదారి పక్కన ఉన్న డ్రెయిన్లు పూడుకుపోయి దుర్గంధంతో పాటు విషజ్వరాలు ప్రబలుతున్నాయని, స్వర్ణటోల్‌వే యాజమాన్యం స్పందించి డ్రెయిన్లలో పూడిక తీతలు తీయించాలని కోరారు. గ్రామానికి చెందిన ఐలపోగు సుబ్బారావు తన కుమారుడుకు రేషన్ కార్డు మంజూరు చేయటం లేదని, అధికార పార్టీ నాయకులు వివక్ష చూపుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య మాట్లాడుతూ అంబారుపేట గ్రామంలో శ్మశాన వాటికకు ప్రభుత్వం స్థలం కేటాయిస్తుందని హామీ ఇచ్చారు. నందిగామ ఎఎంసి చైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు, ఎంపిడిఒ సుమమాలిని, తహశీల్దార్ ఎస్. శ్రీరామకృష్ణ, పశుసంవర్ధక శాఖ ఎడి శ్రీనివాసరావు, సిఐ పి.వి.రమణ, హౌసింగ్ ఎఇ నరసింహారావు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

జుజ్జూరులో పోలీసు పహారాలో గ్రామసభ

వీరులపాడు : అర్హులకు సంక్షేమ పథకాలను ఇవ్వనప్పుడు జన్మభూమి ఎందుకంటూ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని జుజ్జూరులో జన్మభూమి - మా ఊరు కార్యక్రమం మండల పరిషత్ పాఠశాలలో ఎంపిడిఒ రామకృష్ణ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. సంక్షేమ పథకాలు అనర్హులకు ఎందుకు ఇస్తున్నారంటూ నాయకులు పట్టుపట్టారు. వితంతు పింఛన్ల కోసం ప్రభుత్వం అనుమతి పొంది ఆన్‌లైన్‌లో మూడు సంవత్సరాల క్రితం నమోదు చేసుకున్నా ఎందుకు ఇవ్వలేదని జిల్లా వెలుగు పిడి చంద్రశేఖర్ రాజును నాయకులు నిలదీశారు. దీంతో అర్హులైన వారికి పింఛన్ ఇస్తామని పిడి లిఖిత పూర్వక హామీ ఇచ్చారు. దీంతో సభ జరగటానికి సిపిఎం, వైసిపి నాయకులు అవకాశం కల్పించారు. నందిగామ రూరల్ సిఐ మూర్తి, సిపిఎం, వైసిపి నాయకులు సభను అడ్డుకుంటున్నారని తప్పుడు సమాచారం ఇవ్వటంతో పెద్ద ఎత్తున పోలీసు బలగాలు చేరుకుని పోలీసు బందోబస్తు మధ్య జన్మభూమి నిర్వహించారు. ఎంపిపి పాటిబండ్ల జయపాల్, సర్పంచ్ బిక్షాలి, మండల ప్రజాపరిషత్ ఉపాధ్యక్షులు వీరబాబు, నాగుల్ మీరా, జడ్‌పిటిసి షహనాజ్‌బేగం, ఎఒ రమేష్, వైద్య ఆరోగ్య శాఖ అధికారి గోపాల్, గృహనిర్మాణశాఖ అధికారి ప్రకాశరావు, తహశీల్దార్ రజనికుమారి, ఎఇ వెంకటేశ్వరరావు, వైసిపి నాయకులు పసుపులేటి సాయిబాబు, ఆకుల అంజయ్య , పుల్లారావు, రాంబాబు, నరసింహారావు, సిపిఎం నాయకులు లాల్ గౌస్, మంగళపూడి సుందరరావు, యాకోబు, టిడిపి నాయకులు కాపా రాంబాబు, షేక్ జాని, తమ్మిశెట్టి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

కంచికచర్ల: గ్రామాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందచేయడం కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న జన్మభూమి గ్రామసభలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి వేల్పుల ప్రశాంతి, జెడ్పీటీసీ కోగంటి బాబు అన్నారు. కంచికచర్ల మండలం మోగులూరు, మున్నలూరు గ్రామాల్లో శనివారం ఆయా గ్రామాల సర్పంచులు బంకా విశ్రాంతమ్మ, సూర్యదేవర శ్రీనివాసరావు అధ్యక్షతన జన్మభూమి గ్రామసభలు జరిగాయి. మండల ప్రత్యేకాధికారి సుజాత, ఎంపిడిఓ వై పిచ్చిరెడ్డి, తహశీల్దార్ పద్మజ, ఎఎంసి ఛైర్మన్ నన్నపనేని లక్ష్మినారాయణ, ఎస్ఐ సందీప్, ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేటరూరల్: మండలంలోని వేదాద్రి ఎంపియుపి పాఠశాలలో శనివారం జన్మభూమి మన ఊరు కార్యక్రమం, ఆత్మగౌరవ దీక్షల్లో భాగంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో అర్హులందరికీ పింఛన్లు, రేషన్‌కార్డులు మంజూరు చేశారు. జన్మభూమి కో-ఆర్డినేటర్ పులి శ్రీనివాసరావు, సిహెచ్ మాధవి, ఉపాధ్యాయులు సుగుణకుమారి, వెంకట్రావ్, విఆర్ఓ ప్రకాశరావు, తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని అన్నవరం, బలుసుపాడు గ్రామాల్లో శనివారం జన్మభూమి మన ఊరు కార్యక్రమం మండల ప్రత్యేకాధికారి దేవాదాయ శాఖ అధికారి సత్యనారాయణ ఆధ్వర్యంలో గ్రామసర్పంచులు బి.లక్ష్మి, చల్లా వరమ్మ అధ్యక్షతన నిర్వహించారు. గ్రామానికి చెందిన దుర్గంపూడి రాంబాబు మాట్లాడుతూ గ్రామంలో వ్యవసాయానికి కరెంటు రాత్రిళ్ళు ఇవ్వడం వలన రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని, పెనుగంచిప్రోలు, వత్సవాయి, చిల్లకల్లు సబ్‌స్టేషన్ పరిధిలో పగలే కరెంటు ఇస్తున్నారని, తమ గ్రామం అనుమంచుపల్లి సబ్‌స్టేషన్ పరిధిలో ఉన్నందు వల్ల రైతులకు పగలే కరెంటు ఇవ్వాలని అన్నారు. ఎంపిటిసి కళావతి మాట్లాడారు. తహశీల్దార్ నరసింహారావు, ఎండిఒ ఎస్‌వి ప్రసాద్, ఎఇ భవానీప్రసాద్, ఎఓ ఖాసిం, ఇఓపిఆర్‌డి కార్యదర్శి రవికుమార్, సంక్రాంత్, డాక్టర్ రాజేష్, వివిధ శాఖాధికారులు పాల్గొన్నారు.

జన్మభూమిలో అధికారులను నిలదీసిన సిపిఎం నాయకులు



వత్సవాయిలో జరిగిన జన్మభూమిలో ఎమ్మెల్యేకు సమస్యలు విరిస్తున్న సిపిఎం నాయకులు హనుమంతరావు

చెంబుకు శవయాత్రలు

ప్రజాశక్తి - నందిగామ

అంబారుపేటలో బహిరంగ విసర్జనకు వ్యతిరేకంగా చెంబును చంపి వేయాలంటూ గ్రామస్తులు చెంబుకు శవయాత్ర చేశారు. శవయాత్రను ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడారు. అందరూ మరుగుదొడ్లు నిర్మించుకోవాలన్నారు. ప్రత్యేకాధికారి రామారావు, తహశీల్దారు ఎస్. శ్రీరామకృష్ణ, యార్డు ఛైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు, ఎంపిడిఒ సుమమాలిని, అంబారుపేట సర్పంచ్ ఐలపోగు భాగ్యలక్ష్మీ పలువురు అధికారులు పాల్గొన్నారు.

కంచిచర్ల: ఆత్మగౌరవ దీక్షల్లో భాగంగా జిల్లా కలెక్టరు ఆదేశాల మేరకు శనివారం కంచికచర్ల మండలంలో పలు గ్రామాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు వినూత్న రీతిలో ప్రదర్శన చేశారు. కంచికచర్లలో జరిగిన శంబు శవయాత్రలో ఎంపిపి వేల్పుల ప్రశాంతి, పంచాయతీ కార్యదర్శి వి.బ్రహ్మం, గ్రామ సర్పంచ్ గద్దెప్రసాద్, పంచాయతీ వార్డు సభ్యులు అధికారులు, పంచాయతీ సిబ్బంది పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

జగ్గయ్యపేటరూరల్: విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని మెనూ ప్రకారం అందించాలని స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ అన్నారు. మండలంలోని అన్నవరం గ్రామంలో ఎంపియుపి పాఠశాలలో శనివారం మధ్యాహ్న బోజనాన్ని ఆయన పరిశీలించారు. ఏజెన్సీ నిర్వాహకులు మంచిగా రుచికరంగా భోజనాన్ని వండి విద్యార్థులకు అందచేయాలన్నారు. ఎంఇఒలు రవీందర్‌నాయక్, ఎస్‌వి ప్రసాద్, నరసింహారావులు, ప్రత్యేకాధికారి సత్యనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

కంభంపాడులో పల్లెనిద్ర

వత్సవాయి: రాష్ట్ర ప్రభుత్వం ప్రజాసంక్షేమాన్ని విస్మరించిందని విజయవాడ పార్లమెంట్ అధ్యక్షులు సామినేని ఉదయభాను అన్నారు. మండలంలోని కంభంపాడు గ్రామంలో రచ్చబండ పల్లెనిద్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయడంలో విఫలమైందని పేర్కొన్నారు. జన్మభూమి కమిటీల పేరుతో పచ్చచొక్కాల వారికే సంక్షేమ పథకాలు మంజూరు చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో కంభంపాడు సర్పంచ్ వేమిరెడ్డి వెంకటనారాయణరెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మండల కన్వీనర్ గాదెల రామారావు, రాజానాయక్, చెంబేటి వెంకటేశ్వర్లు, రమేష్, పొదిలి లక్ష్మినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

గ్రిగ్‌పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

కంచికచర్ల: ఇటీవల జగ్గయ్యపేట బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన 81వ గ్రిగ్ మోమోరియల్ నందిగామ జోన్ బాలికల ఆటల పోటీల్లో జూనియర్స్, సీనియర్స్ విభాగంలో కంచికచర్ల జడ్‌పి విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్లు హెచ్ఎం కె.వెంకటేశ్వర్లు శనివారం తెలిపారు. అండర్ 14 జూనియర్స్ విభాగంలో త్రో బాల్, వాలీబాల్, టెన్నికాయిట్‌లో విద్యార్థులు విజేతలుగా నిలిచారన్నారు. అండర్ 17 సీనియర్స్ విభాగంలో త్రో బాల్‌లో విన్నర్లుగా, టెన్నికాయిట్స్‌లో రన్నర్లుగా కంచికచర్ల హైస్కూల్ విద్యార్థులు విజేతలుగా నిలిచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆటల పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను ప్రధానోపాధ్యాయులు కె వెంకటేశ్వర్లు, పాఠశాల సిబ్బంది, కార్యదర్శి విజయపాల్, పిడి పార్వతి, పిఇటిలు రాజు, కె.వీరవనిత, తదితరులు అభినందించారు.

వృద్ధులకు భోజనం

నందిగామ: లయన్స్ క్లబ్, సత్య దివ్యాంగుల సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో 50 మంది వృద్ధులకు శనివారం భోజనం పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు తొర్లికొండ సీతారామయ్య, సేవా సమితి నాయకులు జల్లా రవి, రామిరెడ్డి కోటి సూర్యం, అన్నవరపు నటరాజు, కార్యదర్శి డాక్టర్ కె.లక్ష్మీకాంత్, చల్లా వెంకట నరసయ్య, చల్లా గాంధీ, మారం సత్యం, రామారావు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని వినతి

వత్సవాయి: పాత పెన్షన్ విధానాన్ని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని పోలంపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ ఉపాధ్యాయులు కొండలరావు, అర్జునరావులు నోడల్ ఆఫీసర్ వెంకటేశ్వరరావుకు వినతిపత్రం సమర్పించారు. 13 సంవత్సరాల కాలంలో 280 మంది ఉపాధ్యాయులు మరణించారని, వారి కుటుంబాలకు ఆర్థిక ప్రయోజనాలు అందక పోవడంతో వారు రోడ్డున పడ్డారని అన్నారు. పాత విధానాన్ని తీసుకు రావాలని డిమాండ్ చేశారు.

ఉపాధి హామీపై సమావేశం

జగ్గయ్యపేటరూరల్: మండలంలోని పోచంపల్లి గ్రామంలో శనివారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం గ్రామసభ నిర్వహించారు. ఇందులో భాగంగా రైతులకు పొలాలు చదును చేయుట, బావుల్లో పూడిక తీయుట, డొంకరోడ్డు పనులు గుర్తించుట, వంటి వాటిని గ్రామాల్లో గుర్తించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ నిధులు, గ్రామపంచాయతీ నిధులు, 14వ ఆర్థిక సంఘం నిధుల నుండి గ్రామసర్పంచ్ ముల్లంగి రామకృష్ణారెడ్డి వివరించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు కబడ్డీ, కోకో వంటి ఆటల పోటీలు నిర్వహించారు. కార్యదర్శి వెంకటనారాయణ, విఆర్ఒ వెంకటమ్మ, గ్రామనోడల్ అధికారి కోటేశ్వరరావు, వార్డు మెంబర్లు, గ్రామస్తులు, ఉపాధి హామీ పథకం కూలీలు, మేట్లు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

వత్సవాయి: పోలంపల్లి గ్రామంలో జన్మభూమిలో భాగంగా కాటేపల్లి అప్పయ్య చారిటబుల్ ట్రస్ట్ పేరుతో పదిమందికి నెలకు రూ.500ల చొప్పున పింఛన్ రూపంలో ఆర్థికసాయాన్ని అందచేశారు. మాజీ సర్పంచ్ కాటేపల్లి పుల్లయ్య, కాటేపల్లి రవికుమార్, కాటేపల్లి శ్రీనివాసరావులకు పింఛన్‌దారులు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆటలపోటీలు

జగ్గయ్యపేటరూరల్: గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే క్రీడలు ఐక్యతను చాటుతాయని, క్రీడాకారులు గెలుపోటములతో సంబంధం లేకుండా క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలని జగ్గయ్యపేట సిఐ జయకుమార్, ఎస్-ఎల్ఆర్ సోమేశ్వరరావులు అన్నారు. మండలంలోని షేర్‌మహ్మద్‌పేటలో డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ ఐద్వా, సిఐటియు , ప్రజానాట్యమండలి సంయుక్త ఆధ్వర్యంలో సంక్రాంతి ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటువంటి క్రీడల వల్ల యువత పెడదారి పట్టకుండా ఉంటారన్నారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు కె రవికుమార్, ఎస్ రామనాథం, ఎస్ నాగమణి, షేక్ గౌస్‌మియా, పి నాగరాజు, కె రామకృష్ణ, కె ప్రసాద్, క్రీడాకారులు పాల్గొన్నారు.



క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న సిఐ, ఎస్ఐలు

ప్రాజెక్టు ఎక్స్‌పోలో అమృత సాయి విద్యార్థుల ప్రతిభ

కంచికచర్ల : ఇటీవల విజయవాడలో ఎస్ఆర్‌కె ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో మండల పరిధిలోని పరిటాల అమృత సాయి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్లు ప్రిన్సిపల్ ఎం.శశిధర్ తెలిపారు. ఎస్ఆర్‌కె ఇంజనీరింగ్ కళాశాలలో ఎక్స్‌ప్లోర్ మీట్ 2018 పోటీల్లో పరిటాల అమృత సాయి బిటెక్ విద్యార్థులు నాగరాజు, గోపినాథ్, షేక్ ముస్తఫ్‌లు ఆటోమేటిక్ ఫేజ్ సెలక్టర్ అనే ప్రాజెక్టును ప్రదర్శించి ప్రతిభ కనబర్చారని అన్నారు. ఈ ప్రదర్శనకు బహుమతి లభించినట్లు చెప్పారు. సివిల్ విభాగం విద్యార్థులు ఎస్.లక్ష్మీనరసింహారావు, వినయ్‌కుమార్, ప్రానికల్ కిడ్నీ, ఓవర్‌సీస్ ఆఫ్ అన్‌నౌన్ ఆర్గనైజేషన్ అంశంపై ప్రెజెంటేషన్ చేసి ప్రథమస్థానంలో నిలిచారని అన్నారు. ట్రిబుల్ఇ విద్యార్థులు ఉషారామా ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన ప్రాజెక్టు ఎక్స్‌పోలో ప్రథమ బహుమతి సాధించి ప్రశంసా పత్రం అందుకున్నారని అన్నారు. శనివారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో జాతీయ స్థాయిలో జరిగిన ప్రాజెక్టు ఎక్స్‌పో పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ప్రిన్సిపల్ శశిధర్‌తో పాటు సిఇఒ సాయి మనోజ్, ఎకడమిక్ డైరెక్టర్ చిరంజీవి, తదితరులు అభినందనలు తెలిపారు.



ప్రతిభ కనబర్చిన అమృత సాయి విద్యార్థులు

మొదటిరోజు నుంచే నిరసనల సెగ

ప్రభుత్వ ప్రచారానికే ప్రాధాన్యత
సమస్యల పరిష్కార వేదికగా నిర్వహించలేరా?
ప్రజల నుంచి సమస్యలు...అధికారులపై ప్రజాప్రతినిధుల చిందులు
జిల్లాలో జన్మభూమి తీరిది....
సమస్యలను పక్కదారి పట్టించే ప్రయత్నాలు

వీక్షణం

ఆంధ్రప్రదేశ్ రాజధాని సిఆర్‌డిఎ పరిధిలోని కృష్ణాజిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఐదో విడత జన్మభూమి-మావూరు కార్యక్రమం ఆద్యంతం ప్రభుత్వ ప్రచారానికే ప్రాధాన్యత ఇస్తోంది. జిల్లాలోని ప్రజానీకం అనేక సమస్యలను ఎదుర్కొంటున్నా వాటికి పరిష్కార మార్గాలుగానీ, హామీలుగానీ అటు అధికారుల నుంచి గానీ, ఇటు ప్రజాప్రతినిధుల నుంచి గానీ రాకపోవటంతో వివిధ తరగతుల ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇళ్లు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పక్కా గృహాలు, మరుగుదొడ్ల బిల్లులు, నష్టపోయిన పంటలకు పరిహారం తదితర సమస్యలను ప్రజలు గ్రామసభల్లో ప్రస్తావిస్తుంటే నీళ్లు నమలటం అటు అధికారులు, ఇటు ప్రజాప్రతినిధుల వంతవుతోంది. గత నాలుగు జన్మభూమిలకు భిన్నంగా ఈనెల రెండు నుంచి 11వ తేదీ వరకూ నిర్వహించే జన్మభూమిని పండుగ వాతావరణంలో జరుపుతామని ప్రభుత్వ పెద్దలు ప్రకటించిన విషయం తెలిసిందే.


ఉంగుటూరు మండలంలో అధికారులను నిలదీస్తున్న మహిళలు (ఫైల్)

మొదటిరోజు నుంచే నిరసనల సెగ

గత జన్మభూమిలో పింఛన్లు, డ్వాక్రా రుణాల మాఫీ, ఇళ్ల స్థలాలు, రేషన్‌కార్డుల కోసం దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులకు ఇవ్వకుండా కొత్తగా మళ్లీ దరఖాస్తులు చేసుకోవాలని కోరటం దారుణమని సిపిఎం ఆధ్వర్యంలో ఈనెల రెండోతేదీన నూజివీడు పట్టణంలోని విక్టోరియా టౌన్‌హాలులో 1,30 వార్డుల గ్రామసభలో అధికారులు, ప్రజాప్రతినిధులను సిపిఎం పట్టణ కార్యదర్శి జి.రాజు, నాయకులు ఆర్.మరియదాస్, త్రిమూర్తులు, మణికంఠ తదితరులు నిలదీశారు. జెసి విజయ్‌కృష్ణన్, ఆర్‌డిఒ చెరుకూరి రంగయ్య, ఎంఎల్‌సి బచ్చుల అర్జునుడు వారికి సమాధానం చెప్పలేక వెనుదిరిగి వెళ్లిపోవాల్సిన పరిస్థితి నెలకొంది. వేదికపైన ఉన్న వైసిపి శాసనసభ్యులు మేకా వెంకటప్రతాప్ అప్పారావు, చైర్మన్ బసవా రేవతిలతోపాటుగా వైసిపి నాయకుడు పగడాల సత్యనారాయణ కూడా ప్రభుత్వ తీరుపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తంచేశారు. మండవల్లి మండలం ఉనికిలి గ్రామంలో తాగునీరు, దళితపేట శ్మశానాల అభివృద్ధికి నిధులు, ఉపాధి పనుల బకాయిలపై ఎపి వ్యవసాయ కార్మిక సంఘం తూర్పు కృష్ణా కార్యదర్శి మురాల రాజేష్ నేతృత్వంలో గ్రామస్తులు నిలదీయగా సమాధానం చెప్పకుండా అధికారులు ఉడాయించారు. గంట వ్యవధిలోనే కార్యక్రమాన్ని ముగించి ఎవరికి వాళ్లు చల్లగా జారుకున్నారు. మచిలీపట్నం, మండవల్లి తదితర సభల్లో ఇళ్ల స్థలాలపై మహిళలు సంధించిన ప్రశ్నలను దాటవేశారు. జగ్గయ్యపేట పట్టణంలోని 1వ వార్డులో జరిగిన గ్రామసభలో దేవస్థానం భూముల సమస్యలను పరిష్కరించాలనీ, అర్హులందరికీ పింఛన్లు ఇవ్వాలనీ, జన్మభూమి కమిటీలను రద్దుచేయాలని కోరుతూ వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సామినేని ఉదయభాను, నాయకులు ప్లకార్డులతో నిరసన తెలిపారు. రెండోవార్డులో చైర్మన్ ఇంటూరి రాజగోపాల్ ఇళ్ల స్థలాల సమస్యలపై అధికారులకు నిరసన తెలిపారు. మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, కౌన్సిలర్లు వేల్పుల పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

రెండోరోజూ అధికారులకు పూలు ఇచ్చి నిరసన

ఈనెల మూడోతేదీన నూజివీడు 4వ వార్డులో సిపిఎం, వైసిపి నాయకులు జన్మభూమి గ్రామసభలో బైఠాయించి నిరసన తెలిపారు. సిపిఎం పట్టణ కార్యదర్శి జి.రాజు, వైసిపి పట్టణ అధ్యక్షులు పి.సత్యనారాయణ దీనికి నాయకత్వం వహించారు. మోపిదేవి మండలం పెదకళ్లేపల్లి జన్మభూమిలో పాల్గొన్న డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధప్రసాద్ బ్రిడ్జి నిర్మాణ పనుల జాప్యంపై డ్రెయినేజీ అధికారులను మందలించారు. చందర్లపాడు మండలం కాంద్రపాడు గ్రామంలో రెండేళ్ల నుండి మరుగుదొడ్లకు బిల్లులు చెల్లించడం లేదంటూ అధికారులకు పుష్పగుచ్ఛాలు ఇచ్చి నిరసన తెలిపారు. నిరసన తెలియజేసిన వారిలో ఎంపిపి కె.రవి, సర్పంచ్ వెంకటేశ్వర్లు, ఎంపిటిసి షిషం తదితరులు ఉన్నారు. పెడన పట్టణంలో 5వ వార్డులో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో లబ్ధిదారుల ప్రశ్నలకు జవాబు చెప్పలేక అధికారులు తలలు దించుకున్నారు. గడిచిన నాలుగు జన్మభూముల్లో ఇచ్చిన అర్జీలకు ఇంతవరకు ఎందుకు పరిష్కారం చూపించలేకపోయారని నిలదీశారు. ఇళ్లస్థలాలు, రేషన్‌కార్డుల సమస్యలపై పలుచోట్ల నిలదీతల పర్వం కొనసాగింది. చందర్లపాడు మండలం కాంద్రపాడు గ్రామంలో మరుగుదొడ్లు నిర్మించిన వారికి రెండేళ్లుగా ఎందుకు బిల్లులు చెల్లించటం లేదనీ, పింఛన్ల సమస్యలపై వైసిపి ఆధ్వర్యంలో గ్రామస్తులు నిలదీశారు. మొవ్వ మండలం కోసూరులో ఇళ్ల స్థలాల సమస్యలపై సిపిఎం మండల కార్యదర్శి శీలం ప్రకాశరావు, నాయకుడు కూరపాటి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. పామర్రు మండలం ఉరుటూరులో మురుగునీటి సమస్యపై రైతులు ఆగ్రహం వ్యక్తంచేశారు. గంపలగూడెం మండలం వినగడపలో వైసిపికి చెందిన తిరువూరు శాసనసభ్యులు కొక్కిలిగడ్డ రక్షణనిధి, టిడిపికి చెందిన గంపలగూడెం ఎంపిపి శ్రీనివాసరావుకు మధ్య తీవ్రస్థాయిలో వాగ్వాదం చేసుకుంది. పింఛన్లు, ఇళ్లస్థలాల సమస్యలపై ఎమ్మెల్యే ప్రశ్నించగా ఎంపిపి ఖండించారు. మొవ్వ మండలం కోసూ రులో ఇళ్ళ స్థలాలు, సామాజిక పింఛన్లకోసం అధిక సంఖ్యలో అర్జీలు అందించారు. వేము లమడలో మధ్యాహ్నం నుంచి నిర్వహిస్తుండగా సిపిఎం మండల కార్యదర్శి శీలం ప్రకాశరావు, కమిటీ సభ్యులు కూరపాటి కృష్ణమూర్తి, ఎస్‌టి కాలనీవాసులతో కలసి నివేశనస్థలాలు, పింఛన్లు, మౌలిక వసతుల సమస్యలపై అధికారులను నిలదీశారు.

మూడోరోజు మంత్రి ఉమా కాన్వాయ్‌ను ఆపి నిరసన

గంపలగూడెం మండలం పెనుగోలను గ్రామానికి చెందిన బాధిత మిర్చిరైతులు, కౌలు రైతులు నష్టపరిహారం విషయమై మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావును ఈనెల నాలుగోతేదీన సాయంత్రం ప్రశ్నించారు. గంపలగూడెం మండలంలోని కొణిజర్లలో జరిగిన జన్మభూమికి మంత్రి వచ్చినట్లుగా సమాచారం తెలుసుకున్న కౌలు రైతులు, ఎపి కౌలు రైతు సంఘం నాయకులు మంత్రి కాన్వాయ్‌ను ఆపి తమ గోడును వెళ్లబోసుకున్నారు. ఈ సమస్య తనకు తెలియనట్లుగా మంత్రి స్థానిక టిడిపి నాయకులతో ఏమి జరిగిందని అనటంపై స్థానికులు ఒకింత అసహనానికి గురయ్యారు. ఇది గమనించిన మంత్రి త్వరలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిహారం వచ్చేలా కృషిచేస్తానని చెప్పటంతో ఆందోళనాకారులు శాంతించారు. ఈ ఆందోళనలో కౌలు రైతుసంఘం నాయకులు బి.పూర్ణయ్య, డి.నాగరాజు, ఎల్.మురళి, వెంకటేశ్వరరావు, పలువురు కౌలు రైతులు పాల్గొన్నారు. కోడూరు మండలం విశ్వనాథపల్లి గ్రామంలో పింఛన్లు, రేషన్ కార్డుల సమస్యలపై సిపిఎం నాయకులు నిరసన తెలిపారు. తిరువూరు పట్టణంలో అసంపూర్తిగా నిలిచిన మరుగుదొడ్లను పూర్తిచేసేందుకు నిధులు విడుదల చేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి ఎస్‌వి భద్రం, నాయకులు పంతంగి శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో పేదలు నినాదాలు చేశారు. జన్మభూమి కమిటీలను మార్చటంపై చల్లపల్లి మండల పరిధిలోని పురిటిగడ్డలో సర్పంచ్ పరుచూరి సురేష్ నిరసన తెలిపారు. కంచికచర్ల మండలం కీసరలో ఆర్‌డబ్ల్యుఎస్, గృహ నిర్మాణ శాఖ అధికారులు తమకు ఎలాంటి సమాచారం అందించకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆ గ్రామ సర్పంచ్ పరిటాల దివ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. మంచినీరు, నీటి ట్యాంకు సమస్యలను తెలిపినా పట్టించుకోవటం లేదని ప్రత్యేక అధికారికి ఫిర్యాదు చేశారు. గుడ్లవల్లేరు మండలం కూరాడలో నూతన పంపు కనెక్షన్‌కు డిపాజిట్లు చెల్లించినా అధికారులు కనెక్షన్లు ఇవ్వకుండా తిప్పించుకుంటున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. రెండు రోజులకొకసారి కూడా మంచినీటిని అందించడంలో తాత్సారం జరుగుతోందని వాపోయారు.

నాలుగోరోజు మహిళల కంటతడి

మా ఇళ్లు కూల్చివేసి వీధికి ఈడ్చారనీ, కనీసం రెండు రోజులు గడువు అడిగినా ఇవ్వలేదనీ, కనికరం కూడా చూపని అధికారులు, పునరావాసం కల్పించే విషయంలో మాత్రం పట్టించుకోకుండా మొహం చాటేస్తున్నారని ఉంగుటూరు మండలం ఆత్కూరులో జరిగిన గ్రామసభలో (డిసెంబరు 17న కూల్చిన ఇళ్ళ నిర్వాశితులు) ఆగ్రహం వ్యక్తంచేశారు. తాము ఇప్పుడు సంక్రాంతి పండుగ ఎలా చేసుకోవాలనీ, ఎక్కడ చేసుకోవాలి అంటూ బాధిత మహిళలు గ్రామసభలో కన్నీటిపర్యంతమయ్యారు. బాధితులకు తక్షణమే పునరావాసం కల్పించాలని సిపిఎం నాయకులు కర్నాటి వీరరాఘవులు, సిఐటియు మండల కార్యదర్శి కె.రామరాజులు తహశీల్దార్ ఎం.శ్రీనివాస్‌ను కోరారు. నందివాడ మండలం ఇలపర్రులో జరిగిన గ్రామసభలో గత జన్మభూమి అర్జీలను ఎన్ని పరిష్కరించారో తెలపాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం తూర్పు కృష్ణా కార్యదర్శి మురాల రాజేష్‌పై అధికారులు, ప్రజాప్రతినిధులు టార్గెట్ చేయటాన్ని గ్రామస్తులు అడ్డుకున్నారు.

-యడవల్లి శ్రీనివాసరావు

సంక్రాంతి ముందే వచ్చింది : మాగంటి


రావిచర్లలో మాట్లాడుతున్న మాగంటి

ప్రజాశక్తి-నూజివీడు: నూజివీడు మండలం రావిచర్ల గ్రామానికి సంక్రాంతి పండుగ ముందే వచ్చిందని ఏలూరు ఎంపి మాగంటి బాబు పేర్కొన్నారు. శనివారం గ్రామంలో జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన మాగంటి బాబు మాట్లాడుతూ గ్రామ సభకు హాజరైన ప్రజలను చూస్తుంటే రావిచర్లకు సంక్రాంతి పండుగ ముందే వచ్చిందనిపిస్తుందన్నారు. ప్రజల సంతోషమే పరమావధిగా పని చేస్తున్న ముఖ్యమంత్రి కార్యక్రమాలకు రావిచర్ల సభకు వచ్చిన జనమే సాదృశ్యమన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం పేద ప్రజల సంక్షేమానికి ముఖ్యమంత్రి అహర్నిశలు కష్టపడుతున్నారన్నారు. అలాగే రావిచర్ల గ్రామం మండలంలోని అభివృద్ధి చెందిన ఉత్తమ గ్రామంగా ఉండడం సంతోషమన్నారు. గ్రామాభివృద్ధికి సర్పంచ్ కాపా శ్రీనివాసరావు సేవలు అభినంద నీయమన్నారు. టిడిపి నియోజకవర్గ నాయకులు, సర్పంచ్ కాపా శ్రీనివాసరావు నూతక్కి వేణుగోపాలరావు, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు అట్లూరి రమేష్, తహశీల్దారు విక్టర్ బాబు, ఎంపిడిఒ పి.అనురాధ, ఎంపిపి తొమ్మండ్రు శ్రీనివాసరావు, వ్యవసాయ సహాయ సంచాలకులు నిషాద్ అహ్మద్, టిడిపి నాయకులు అక్కినేని చందు, అన్నవరం సర్పంచ్ వీరమాచినేని సత్యనారాయణ పాల్గొన్నారు.

వెబ్‌సైట్లో మీ సేవ సెంటర్ అభ్యర్థుల పేర్లు

ప్రజాశక్తి-కలెక్టరేట్

ప్రతి గ్రామపంచాయతీకి మీసేవ సెంటర్‌ను ఏర్పాటుచేయాలనే లక్ష్యంతో గతేడాది జులై 23న నోటిఫికేషన్ జారీచేశారని కలెక్టర్ కార్యాలయం తెలిపింది. ఇందుకు గాను మొత్తం 1167 మంది ఆన్‌లైన్‌లో రిజిష్టర్ చేసుకోగా ఎస్‌ఎస్‌సి/పదో తరగతి మార్కుల మెరిట్ ఆధారంగా 607 అర్జీలను ఎంపిక చేశామని పేర్కొంది. వీటికి సంబంధించిన వివరాలు krishna.nic.in వెబ్‌సైట్‌లో పొందుపర్చామని పేర్కొంది. దీనికి సంబంధించి డిసెంబర్ 17న కంప్యూటర్ పరిజ్ఞాన పరీక్ష నిర్వహిస్తామని తెలిపింది. ఈ పరీక్షలో మెరిట్ ఆధారంగా 154 మందిని ఎంపిక చేస్తామని పేర్కొంది. ఎంపికైన అభ్యర్థుల వివరాలను krishna.nic.in వెబ్‌సైట్‌లో పొందుపర్చామని తెలిపింది. ఎంపికైన ఈ 154 మంది అభ్యర్థులు కోఆర్డినేటర్ శ్రీ వెన్ ఇన్ఫో (సెల్ : 8978900232)ను సంప్రదించాలని తెలిపారు.

సిద్దార్థ కళాశాలలో సంక్రాంతి సంబరాలు



ప్రజాశక్తి-నూజివీడు: పట్టణంలోని శ్రీసిద్దార్థ విద్యాసంస్థల్లో శనివారం సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. విద్యార్థినులు సాంప్రదాయ దస్తులతో ముగ్గుల పోటీల్లో పాల్గొనగా విద్యార్థిని విద్యార్థులు ఆటల పోటీల్లో పాల్గొన్నారు. అనంతరం జరిగిన ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథి కృష్ణా యూనివర్శిటి పిజి సెంటర్ ప్రత్యేక అధికారి ఆచార్య ఎంవి.బసవేశ్వరరావు మాట్లాడుతూ సంస్కృతి, సాంప్రదాయాలు కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. వాటి పరిరక్షణకు విద్యార్థులు పూనుకోవడం అభినందనీయమన్నారు. అలాగే అంతర్జాతీయ స్టూడెంట్స్ ఒలింపిక్స్ యోగా పోటీల్లో సిల్వర్ మెడల్ పొందిన టి.సాయి ప్రసన్న లక్ష్మిని, హర్మత్ అవార్డు పొందిన ప్రొఫెసర్ ఎంవి.బసవేశ్వరరావును సన్మానించి, విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. సిద్దార్థ విద్యాసంస్థల డైరెక్టర్ గొల్లపూడి రవిబాబు, ప్రిన్సిపాల్ ఎండి.ఇద్రీస్ పాల్గొన్నారు.